# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 426 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్,గురువారం.31.07.2025 పేజీలు :6 వెల : రూ.4

## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి

## రేపటి నుంచి జనహిత పాదయాత్ర



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జులై 30**

రేపటి నుంచి రాష్ట్రంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జనహిత పాదయాత్ర జరగనుంది. పాదయాత్రలో ముఖ్య అతిథిగా కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ పాల్గొననున్నారు. ఈనెల 31 నుంచి వచ్చే నెల 4 వరకు మొదటి విడత పాదయాత్ర జరగనుంది. రంగారెడ్డి జిల్లా పరిగి నుంచి పాదయాత్ర ప్రారంభం కానుంది. అలాగే 5వ తేదీన ఢిల్లీలో ప్రతిష్టాత్మకంగా బీసీ ఉద్యమాన్ని చేపట్టాలని కాంగ్రెస్ నిర్ణయం తీసుకుంది.

## రాహుల్ గాంధీకి కౌంటర్ ఇచ్చిన ప్రధాని మోదీ



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జులై 30**

ఆపరేషన్ సిందూర్‌తో ప్రపంచానికి మన సత్తా ఏంటో చూపించామని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి మోదీ కౌంటర్ ఇచ్చారు. మంగళవారం ఢిల్లీలోని లోక్ సభలో మోదీ మాట్లాడుతూ.."పాకిస్తాన్‌లోకి చొచ్చుకెళ్లి మరీ ఉగ్రస్థావరాలను నాశనం చేశాం. పాక్ అణు బెదిరింపులను లెక్కచేయలేదు. పథకం ప్రకారమే ఆపరేషన్ సిందూర్ చేపట్టాం. సైన్యానికి పూర్తి స్వేచ్ఛను ఇచ్చాం. కలుగులో దాక్కున్న ముష్కరులకు పొగబెట్టి మరీ మట్టుబెట్టాం." అని అన్నారు....

## మీనాక్షి నటరాజన్ పాదయాత్ర వాయిదా



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జులై 30**

తెలంగాణ కాంగ్రెస్ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ పాదయాత్ర వాయిదా పడింది. ఆగస్టు 5న కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, నేతలు ఢిల్లీకి వెళ్తున్న నేపథ్యంలో వాయిదా వేశారు. మీనాక్షి నటరాజన్ రాష్ట్రంలో క్షేత్రస్థాయిలో ప్రజల వద్దకు వెళ్లాలని నిర్ణయించి.. ఈనెల 31వ తేదీ నుంచి పరిగి నియోజకవర్గం నుంచి పాదయాత్ర ప్రారంభించాలని భావించారు. రాష్ట్రంలోని ఆరు ఉమ్మడి జిల్లాల్లో రోజుకో అసెంబ్లీ నియోజకవర్గం చొప్పున ఆరు రోజులు పర్యటించాలని నిర్ణయించారు...

## నింగిలోకి దూసుకెళ్లిన 'నిసార్'

సూళ్లూరుపేట (తిరుపతి జిల్లా) : భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో), అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ (నాసా) తొలిసారిగా సంయుక్తంగా రూపొందించిన నాసాబి ఇస్రో సింథటిక్ అపార్చర్ రాడార్ (నిసార్) ఉపగ్రహ ప్రయోగం విజయవంతమైంది. బుధవారం సాయంత్రం 5.40 గంటలకు జియో సింక్రానాస్ లాంచింగ్ వెహికల్ (జీఎస్‌ఎల్‌వీబీఎఫ్ 16) రాకెట్ ద్వారా 98.40 డిగ్రీల వంపుతో భూమికి 743 కిలోమీటర్ల ఎత్తులోని సూర్య సమకాలిక కక్ష్యలోకి ఈ ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టారు. ఇస్రో కేంద్రమైన శ్రీహరికోట అంతరిక్ష ప్రయోగ కేంద్రం నుంచి షార్ చేపట్టిన 102వ ప్రయోగం ఇది. జీఎస్‌ఎల్‌వి సిరీస్‌లో ఇది 18వది. భూగోళాన్ని పరి శోధించేందుకు ఎంతో దోహదపడే ఈ ఉపగ్రహం సుమారు ఐదేళ్లపాటు సేవలందించనున్నట్టు, భవిష్యత్తులో ఇస్రో–నాసా కలిసి మరిన్ని ప్రయోగాలు చేయనున్నట్టు ఇస్రో చైర్మన్ వి.నారాయణన్ తెలిపారు.

## రౌడీ మూకల గుండెల్లో నిద్రపోయే సింహ స్వప్నం

### రిటైర్డ్ అయినా చరిత్రలో ఎదురులేని సింగం!"

నివాస్ న్యూస్ ఢిల్లీ ప్రతినిధి జులై 30:తుపాకి మౌనంగా ఉన్నా ఆయనే గర్జించే గొంతు. గ్యాంగ్ స్టర్లు మూగబోయేలా చేసిన ధైర్యవంతుడు. కోటిలాంటి చీకటి సామ్రాజ్యాల గోడల్ని గుండె ధైర్యంతో పగులగొట్టిన ఒక "మంచి పోలీస్"... ఆయన పేరే దయా నాయక్!



రేపటితో ఆయన పోలీస్ శాఖకు వీడ్కోలు చెబుతున్నారు. కానీ దేశపు యాక్షన్ చరిత్రలో ఆయన పేరు ఒక్కో పుటలో ధైర్యానికి సంకేతంగా నిలుస్తుంది. అనేక గ్యాంగ్ స్టర్లను ఎదుర్కొన్న ఎన్కౌంటర్ స్పెషలిస్ట్‌గా, చీకటి మాఫియాను చెదరగొట్టిన యోధుడిగా, దేశపు హోదాను నిలబెట్టిన నిబద్ధత యోధుడిగా – ఆయన పాత్ర మరువలేనిది.

ఎన్కౌంటర్ల వెనుక ఉన్న 'మానవతా గుండె'

దయా నాయక్ చేసిన ఎన్కౌంటర్లు సంఖ్యలో 80కి పైగా ఉన్నా, ప్రతి కేసు వెనుక న్యాయతత్వం, బాధ్యత ఉండేదన్నది ఆయన సహచరుల మాట. తీవ్రమైన ముఠా హింసను అడ్డుకున్న గౌరవం ఆయనది.

ఆయన జీవితంలో ఒక్కసారి కూడా వ్యక్తిగత లాభం కోసం తుపాకీ ఎత్తలేదన్న వాస్తవం– పోలీసు విధేయతకు అద్దంపట్టే సాక్ష్యం.

పదోన్నతి – తుది గౌరవం

రెండుదశాబ్దాల పాటు కేవలం విధిని తలచుకున్న వ్యక్తికి రిటైర్మెంట్ ముందు ACP పదవికి పదోన్నతి ఇవ్వడం, పోలీస్ శాఖకు ఆయన చేసిన త్యాగానికి చిన్నపాటి కృతజ్ఞత.

ఈ సందర్భంగా ప్రజాధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు చుంచు కుమార్ స్పందిస్తూ, "దయా నాయక్ లాంటి నిజాయితీ పరులు, మనం ఊహించని స్థాయిలో మాఫియాలను అణిచినవాళ్లు. ఆయన జీవితం ప్రతి పోలీసు అభ్యర్థికి స్ఫూర్తి పాఠం." అని అన్నారు.

ఏ రిటైర్మెంట్‌కీ ముగింపుకాదు ఈ కథ!

దయా నాయక్ రిటైర్ అవుతారు కానీ ఆయన జీవిత గాథ పోలీసు సేవలో ఉన్న ప్రతి ఒక్కరికీ ధైర్యానికి మినీ బయోపిక్ లాంటిదిగా మిగిలిపోతుంది. సినిమా స్క్రీన్‌లను తాకిన ఎన్నో డైలాగులు నిజ జీవితంలో ఆయనకు అంకితం చేయాల్సిందే!

"నాపేరు దయ.. నాకు లేనిదే అది" అనే డైలాగ్, నిజానికి "నాపేరు దయా నాకుండేది ధైర్యమే!" అనే జీవితసత్యాన్ని ప్రకటించినట్లు ఉంది.

## సుప్రీంకోర్టులో తుది ధర్మం నిలిచేనా

### పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల తీర్పు నేడేనా

**నివాస్ న్యూస్ ఢిల్లీ ప్రతినిధి**



జులై 30: తెలంగాణ రాజకీయ వర్గాల్లో ఆసక్తి కేంద్రమైన పార్టీ ఫిరాయింపు కేసులో నేడే సుప్రీం కోర్టు తుది తీర్పు వెల్లడించనుంది. బీఆర్ఎస్ పార్టీకి చెందిన పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరిన నేపథ్యంలో ఈ తీర్పు ఎంతో కీలకంగా మారింది.

తెలంగాణ అసెంబ్లీ చట్టాలకు వ్యతిరేకంగా, ప్రజా నిర్ణయాన్ని గౌరవించకుండా పార్టీ మారడాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. అసెంబ్లీ స్పీకర్ దీర్ఘకాలంగా నిర్ణయం తీసుకోకపోవడం వల్లే ఈ వ్యవహారం దేశ అత్యున్నత న్యాయస్థానం వరకు వెళ్లింది.

తీర్పు ప్రభావం రాజకీయ మార్పులకు బీజం?

ఈ కేసులో వచ్చే తీర్పు తిరుగుబాటు రాజకీయం, పార్టీ ఫిరాయింపులపై కొత్త నియమావళి స్థిరీకరణకు దారి తీసే అవకాశముంది. నైతిక విలువలు, ప్రజాప్రతినిధుల బాధ్యత, నియమ నిబంధనలు అన్నింటిపై ఈ తీర్పు దిశానిర్దేశకంగా మారనుంది.



బీఆర్ఎస్ పార్టీ వాదన ప్రకారం, వీరు బలుపు కోసం పార్టీ మారడం ప్రజా మోసం చేసే చర్యగా పేర్కొనబడింది. మరోవైపు, కాంగ్రెస్ నేతలు మాత్రం ఇది ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా జరిగిన మార్పుగా పేర్కొంటున్నారు.

ప్రజల ఆశలు – రాజకీయ నాయకుల వైఖరిపై తీర్పు ప్రభావం

ప్రజలే ఓటు ద్వారా ఒక పార్టీకి అధికారాన్ని అప్పగిస్తే, మధ్యలో వ్యక్తిగత ప్రయోజనాల కోసం పార్టీ మారడం సరిఅయినదేనా అన్న ప్రశ్నకు సుప్రీం కోర్టు రేపు సమాధానం ఇవ్వనుంది. ఈ తీర్పు రాజకీయ నాయకులకు, ప్రజాప్రతినిధులకు ఒక మార్గదర్శకంగా నిలుస్తుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

తెలంగాణ ప్రజలు, దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్యాన్ని విశ్వసించేవారు – ఈ తీర్పుపై తహతహలాడుతూ ఎదురుచూస్తున్నారు.

## వణికిన ఆసియా తూర్పు తీరం

మాస్కో, టోక్యో : తూర్పు ఆసియా తీర ప్రాంతం బుధవారం సునామీ భయంతో వణికింది. ముఖ్యంగా పసిఫిక్ మహా సముద్ర పశ్చిమ తీరంలో రిక్టర్ స్కేలుపై 8.8 తీవ్రతతో బుధవారం తీవ్ర భూకంపం సంభవించింది. దీంతో రష్యా, అమెరికా, జపాన్ తదితర దేశాలకు సునామీ హెచ్చరికలు, అడ్వైజరీలు జారీ అయ్యాయి. భూకంపం కారణంగా రష్యాలోని కురిల్ దీవులు, జపాన్ ఉత్తర ప్రాంతంలోని అతి పెద్ద ద్వీపం హక్కైడో, హవాయి తీరంలో సునామీ ప్రభావం కనిపించింది. సముద్రపు అలలు కాలిఫోర్నియా తీరాన్ని తాకాయి. ఇండోనేషియా, మలేసియా దేశాలకు కూడా సునామీ హెచ్చరికలు జారీ చేశారు. ప్రజలు తీర ప్రాంతం వద్దకు వెళ్లవద్దని అమెరికా జాతీయ వాతావరణ సేవల విభాగం ప్రజలను హెచ్చరించింది. సముద్రానికి సమీపంలోని ప్రాంతాలలో ప్రజలను అధికారులు తరలించారు. కమ్చట్కా ద్వీపకల్పంలో సంభవించిన ఈ భూకంపం 1952 తర్వాత వచ్చిన అత్యంత శక్తివంతమైన ఉపద్రవమని నిపుణులు చెబుతున్నారు. అయితే, భూకంపం లేదా సునామీ కారణంగా ఎక్కడా మరణాలు సంభవించలేదని క్రెమ్లిన్ తెలిపింది.







## మతం అడిగి మరీ చంపేశారు మోదీ



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జులై 30**

లోక్‌సభలో ప్రధాని మోదీ మాట్లాడారు. 'ఏప్రిల్ 22న పహల్గామ్‌లో ఉగ్రవాదులు మతం అడిగి మరీ అమాయకుల ప్రాణాలు తీశారు. ఇది భారతదేశంలో అల్లర్లను రెచ్చగొట్టడానికి ఒక ప్రణాళికాబద్ధమైన ప్రయత్నం. ఆ కుట్రకు వ్యతిరేకంగా ఐక్యంగా నిలిచిన దేశ ప్రజలకు కృతజ్ఞతలు. ఆపరేషన్ సిందూర్ తర్వాత ఉగ్రవాదులకు కంటి మీద కునుకు లేదు' అని మోదీ వ్యాఖ్యానించారు.

## జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికలు

**విజేతలకు మెడల్స్ అందజేసిన పట్టణ సీఐ రమేష్**





సంగారెడ్డి, జూలై 30, నివాస్ న్యూస్..తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్ అసోసియేషన్ 11వ తెలంగాణ రాష్ట్ర జూనియర్ - సీనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లను హన్మకొండలోని జెఎన్ స్టేడియంలో అండర్-14, 16, 18, 20 బాల బాలికలు సీనియర్ పురుషులు, మహిళలు నిర్వహించనున్న నేపథ్యంలో జిల్లాల వారీగా అథ్లెటిక్స్ ఎంపికలను సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో సెలెక్షన్ ట్రయల్స్ లను అథ్లెటిక్స్ అసోసియేషన్ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి మహమ్మద్ జావిద్ అలీ ఆధ్వర్యంలో నిర్వహించారు. పోటీలను అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ మహమ్మద్ సోహెల్ అలీ ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్టణ సీఐ రమేష్ కుమార్ పాల్గొన్నారు. పోటీలలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు మెడల్స్,మెమెంటోస్ లను అందజేశారు. సంగారెడ్డి జిల్లా నుండి వాటర్ పోలో లో జాతీయ స్థాయిలో ఎంపికైనందుకు మహమ్మద్ అబ్దుర్ రెహమాన్ సిద్ధిఖ్ కు అభినందనలు తెలియజేస్తూ శాలువాతో సన్మానించి మెమెంటో అందజేసిన పట్టణ సీఐ రమేష్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటల వల్ల విద్యార్థులకు మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వానికి ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసి వారు రాష్ట్ర ,జాతీయ స్థాయిలో పాల్గొనేందుకు ఇలాంటి పోటీలు ఉపయోగపడతాయని అన్నారు.ఈ సందర్భంగా జావిద్ అలీ మాట్లాడుతూ పోటీలలో విజేతలుగా నిలిచిన వారందరికీ అభినందనలు తెలియజేశారు. మునుముందు మరిన్ని విజయాలు సాధించాలని తెలియజేశారు. గెలుపొందిన విజేతలు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలియజేశారు. అదేవిధంగా రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మంచి విజయాలు సాధించి జిల్లాకు మంచి పేరు తేవాలని క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డివైస్ ఓ కాసిం బేగ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అశ్విని, ఆసిఫ్,స్విమ్మింగ్ కోచ్ శేషు కుమార్, కృష్ణ, పీడీలు, పి ఈ టీలు, డి ఎస్ ఏ సిబ్బంది, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీకి ,అమిత్ షాకు నక్సలైట్ల మీది ఉన్న ధ్యాస ఉగ్రవాదులపైన లేదు

**సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు విజయ రాములు విమర్శలు**



**నివాస్ న్యూస్ ప్రతినిధి.**

వందేళ్లుగా సిపిఐపార్టీ దేశం కోసం ప్రజల కోసం ఎన్నో పోరాటాలు త్యాగాలు చేసింది సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి సిపిఐ జిల్లా కార్యదర్శి బి ఆంజనేయులు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి, హోమ్ శాఖ మంత్రి అమిత్ షాకు నక్సలైట్లను చంపడం పైన ఉన్న శ్రద్ధ ఉగ్రవదులపైన లేదని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు కె విజయరములు విమర్శించారు. వందేళ్లుగా దేశం కోసం ప్రజలకోసం నిరంతరంగా అనేక త్యాగాలు పోరాటాలు చేస్తున్నటువంటి ఏకైక పార్టీ భారత కమ్యునిస్టు పార్టీ సిపిఐ మాత్రమేనని ఆపార్టీ జిల్లా కార్యదర్శి బి ఆంజనేయులు పేర్కొన్నారు . బుధవారం నాడు ధరూర్ మండల సిపిఐ మహాసభ ఈశ్వర్ అధ్యక్షతన రేవులపల్లి గ్రామంలో జరిగింది ఈ యెక్క సభకు రాష్ట్ర సమితి సభ్యులు కే విజయ రాములు, సిపిఐ జిల్లా కార్యదర్శి బి ఆంజనేయులు ముఖ్య అతిథులు గా హాజరైనారు. ఈసందర్భగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తను చెప్పినట్లు వింటనే దేశ భక్తులు లేదంటే దేశ ద్రోహులంటూ మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఇన్నేళు ్ళ దేశాన్ని పాలించిన వాళ్ళు, దేశం కోసం పోరాడి ప్రాణాలర్పించిన వారు ఎలా దేశ ద్రోహులైనారని బిజెపిని నిలదీశారు ప్రతి పక్ష పార్టీలు ఇప్పుడు ప్రశ్నించకుండా బీజేపీ గొంతు నొక్కుతుందని ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదమని పేర్కొన్నారు ధరలను పన్నులను పెంచి సామాన్యులను ఇబ్బందులకు గురి చేసే బీజేపీ నీతి కథలు చెప్పడం సిగ్గుచేటని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే పోరాటాలు తప్పవని హెచ్చరించారు. జిల్లా లో పెండిగ్ ప్రాజెక్టులను త్వరగా పూర్తీ చేయాలని కోరారు. జూరాల ర్యాలంపాడు ప్రాజెక్టులను పునర్నిర్మాణం చేయాలని కోరారు. ఆగస్టు 7వ తేదిన గద్వాల జిల్లా కేంద్రంలో జరిగే సిపిఐ జిల్లా మహాసభలకు ఎక్కువ సంఖ్యలో పాల్గొని విజయంతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు కుతుబ్, ఏఐ ఎస్ ఎఫ్. జిల్లా కార్యదర్శి ప్రవీణ్ కుమార్ లు మాట్లాడారు అనంతరం సిపిఐ నూతన మండల కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు కార్యదర్శిగా ఈశ్వర్, సహాయ కార్యదర్శులుగా ఏళ్ళప్ప ఆంజనేయులు, సి గడ్డం ఆంజనేయులు, కార్యవర్గ సభ్యులు గా కే ఆంజనేయులు, మల్లేష్,డోలు ఆంజనేయులు , నాగరాజు, పల్లెన్న,జమ్మన్న, వెంకటాన్న, నరసింహులు, సిద్దప్పతదితరులను ఎన్నుకునట్లు సిపిఐ మండల కార్యదర్శి ఈశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఏఐటీయూసీ నాయకులు హమాలీ సంఘాల నాయకులు కే ఆంజనేయులు, డోలు బతుకన్న, హరీష్, ఈశ్వరయ్య, నాగరాజు, బీమేశ్, మద్దిలేటి, ఆంజనేయులు, అషన్నా, రాజు, అనిల్, కాకుల రమేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచండి





**నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ:**

పాల్వంచ పట్టణం ఒడ్డుగూడెం మెయిన్ రోడ్డుపై డ్రైనేజీ సమస్య..అధికారులు స్పందించాలని కోరుకుంటున్న స్థానికులు.. పాల్వంచలోని ఒడ్డుగూడెం మెయిన్ రోడ్డులో ముత్యాలమ్మ తల్లి గుడి ముందున్న డ్రైనేజీ వ్యవస్థ స్థానికులకు, ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. డ్రైనేజీ మధ్యలో ఉన్న ఒక విద్యుత్ స్తంభం కారణంగా వర్షాలు వచ్చినప్పుడు నీటి ప్రవాహం అడ్డుపడి, మురుగునీరు రోడ్డుపైకి చేరుతోంది. దీంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. వర్షాకాలంలో ఈ ప్రాంతం ప్రజలకు నరకప్రాయంగా మారుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీలోంచి వచ్చే చెత్తాచెదారం, వ్యర్థాలు విద్యుత్ స్తంభానికి అడ్డుపడటంతో నీటి ప్రవాహం నిలిచిపోతోంది. దీంతో డ్రైనేజీ నిండిపోయి, మురుగునీరు మొత్తం రోడ్డుపై ప్రవహిస్తోంది. ఈ మురుగునీటిలోంచి ప్రయాణించడం పాదచారులకు, వాహనదారులకు చాలా కష్టంగా మారింది. దుర్గంధం వెదజల్లడమే కాకుండా, దోమలు పెరిగిపోయి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. గత కొన్నేళ్లుగా ఈ సమస్య వెంటాడుతున్నప్పటికీఅధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి,డ్రైనేజీ మధ్యలో ఉన్న ఈ విద్యుత్ స్తంభాన్ని తొలగించి,రోడ్డుకు దూరంగా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. తద్వారా వర్షపు నీరు సాఫీగా పారి, రోడ్డుపై మురుగునీరు చేరకుండా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.. ఈ సమస్యను తక్షణమే పరిష్కరించి, స్థానిక ప్రజల ఇబ్బందులను తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు.

## కొత్త రోడ్లు సరే,ఉన్న రోడ్డును బాగు చేయండి

**సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్**



**నివాస్ న్యూస్ ప్రతినిధి.నారాయణపేట జిల్లా**

అభివృద్ధి పేరిట కొత్త రోడ్లు వేస్తున్నామని గొప్పలు చెప్పుకునే అధికార పక్షం నాయకులు, ప్రజాప్రతినిధులు కనీసం ఉన్న రోడ్డును కూడా మరమ్మతు చేయలేకపోతున్నారని సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు.మండల పరిధిలోని జక్లేర్ చెరువు కట్టపై ఏడాదిన్నర క్రితం రహదారి మరమ్మతుల కోసమని ఉన్న బీటీ రహదారిని తవ్వి వదిలేశారని అది ప్రస్తుతం కంకర తేలి అడుగుకో గుంతగా మారిందని ఈ రహదారిపై ప్రయాణం ప్రాణ సంకట%శీ%గా మారిందని ఆయన తెలిపారు.ఈ రహదారిపై నిరంతర%శీ% అనేక రకాల వాహనాలు ఆటు అంతరాష్ట్ర రహదారి నుంచి హైదరాబాద్,ఉమ్మడి పాలమూరు జిల్లా,మక్తల్,రాయచూర్ తో పాటు గద్వాల,ఆత్మకూరు,వనపర్తికి ఇటు బిజ్వార్,ఊట్కూర్, ధన్వాడ తో పాటు పెద్ద జట్రం గేటు నుంచినారాయణపేట,మద్దూర్ దామరగిద్ద,కోస్గి మరియు కర్ణాటక ప్రాంతమైన గుర్మిట్కల్,యాద్గిర్ ప్రాంతాలకు వెళ్తుంటాయని తెలిపారు. ఏడాదిన్నరగా ఈ అద్వాన్నపు రహదారి అధికారులకు,నాయకులకు, ప్రజాప్రతినిధులకు కనిపించడం లేదా అని ఆయన ప్రశ్నించారు.నియోజకవర్గంలోఆయా గ్రామాలకు బీటి రహదారులను వేస్తున్న ప్రభుత్వం ఈ చెరువు కట్టపై కేవలం కిలోమీటర్ మేర ఉన్న అద్వానపు రహదారికి బీటీ వేయలేకపోతున్నారనిఆయన అసహనం వ్యక్తం చేశారు.తక్షణమే ఆర్ అండ్ బి అధికారులు,ప్రజాప్రతినిధులు ఈ రహదారిని గుర్తించి బీటీ రోడ్డును వేసి ప్రయాణికుల ఇక్కట్లను తొలగించాలని మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు.

## లిక్కర్ స్కామ్ కేసులో రూ.11 కోట్లు సీజ్

**లిక్కర్ స్కామ్ కేసుకు సంబంధించి సిట్**



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 30**

అధికారులు హైదరాబాద్లో పలు చోట్ల దాడులు చేశారు. ఈ మేరకు 12 అట్టపెట్టెల్లో డంప్‌చేసిన రూ.11కోట్లనగదును స్వాధీనంచేసుకున్నారు.శంషాబాద్ కాచారంలోఉన్న సులోచన ఫామ్ హౌస్లో ఈ నగదును సీజ్ చేశారు. రాజ్ కసిరెడ్డి సూచనల మేరకు ఈ డబ్బును అక్కడ దాచినట్లు మరో నిందితుడు వరుణ్ పురుషోత్తం ఇచ్చిన వాంగ్మూలంఆధారంగాసోదాలుచేశారు.ఈ కేసులో వరుణ్ A-40గా ఉన్నారు.

## మాజీ మంత్రి హరీష్‌రావును మర్యాద పూర్వకంగా కలిసిన న్యాయవాది సింగారం ఓం ప్రకాష్

**హరీష్ అన్న సలహాలు సూచనలతో స్థానిక నేతల సహకారంతో పార్టీని బలోపేతం చేస్తా సింగారం ఓం ప్రకాష్ తెలంగాణ ఉద్యమకారుడు న్యాయవాది**



అమీన్ పూర్: జూలై 30 ( నివాస్ న్యూస్ ప్రతినిధి) మాజీ మంత్రి హరీష్ రావు ను పటాన్ చెరు నియోజకవర్గానికి చెందిన ఉద్యమ కారుడు,న్యాయవాది ఓం ప్రకాశ్ మర్యాద పూర్వకంగా కలిశారు. హైదరాబాద్ లోని ఆయన నివాసంలో హరీష్ రావు ను కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో మాజీ మంత్రి హరీష్ రావు తో కలసి పాల్గొన్న ఘటనలు, ఉద్యమ రోజులను గుర్తు చేశారు. ఆప్యాయంగా పలకరించిన హరీష్ రావు పటాన్ చెరు నియోజకవర్గంలో బీ ఆర్ ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. తెలంగాణ సాధన కోసం పోరాడినట్లే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ అరాచకాలు, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలన్నారు. పార్టీ కోసం పనిచేసే ప్రతిఒక్కరి కష్టానికి తగిన గుర్తింపు ఉంటుందని భరోసా ఇచ్చారు.అనంతరం ఓం ప్రకాష్ మాట్లాడుతూ మాజీ మంత్రి హరీష్ రావు సలహాలు సూచనలతోపాటు స్థానిక బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తల సహకారంతో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఎప్పటికప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి ప్రజలలో చైతన్యం కలిగిస్తానన్నారు.

## తక్షణమే స్పందించి మున్సిపల్ అధికారులతో మాట్లాడి మోటర్ దగ్గరుండి రిపేరింగ్ చేపిస్తున్న ముప్పు శ్రీనివాస్ రెడ్డి కాలనీ తరపున అసోసియేషన్ తరపున మా ప్రత్యేక ధన్యవాదములు....





మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నివాస్ న్యూస్ ప్రతినిధి:- సత్యనారాయణ కాలనీ లో వాటర్ పంపింగ్ మోటార్ కాలిపోవడం తో సత్యనారాయణ కాలనీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బోర్వెల్ శ్రీనివాసరెడ్డి మరియు కాలనీవాసులు నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డికి తెలియజేయడం జరిగింది.తక్షణమే స్పందించి మున్సిపల్ అధికారులతో మాట్లాడి మోటర్ దగ్గరుండి రిపేరింగ్ చేపిస్తున్న ముప్పు శ్రీనివాస్ రెడ్డి కాలనీ తరపున అసోసియేషన్ తరపున మా ప్రత్యేక ధన్యవాదములు .ఈ ప్రోగ్రాం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రెడ్యా నాయక్, బోర్వెల్ శ్రీనివాస్ రెడ్డి టి జె ఎస్ నాగారం మున్సిపల్ అధ్యక్షుడు చిట్యాల శ్రీనివాస్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, ఎం శ్రీనివాస్ రెడ్డి, భద్రు నాయక్ కాలనీవాసులు అసోసియేషన్ వాళ్లు పాల్గొన్నారు.....

## ఆత్మకూర్ మండల అభివృద్ధికి మంత్రి వాకిటి శ్రీహరి శంకుస్థాపనలు రేచింతలలో అంగన్వాడి నూతన భవనాన్నిప్రారంభించిన మంత్రి



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా ఆత్మకూరు. మండలం.ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ పార్టీలకు అతీతంగా మంజూరు చేసిన ఇండ్లు వీర రాఘవపూర్ పాంపురం బీటీ రోడ్డుకు శంకుస్థాపన తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ అభివృద్ధి, క్రీడలు, యువజన సేవలు మరియు మత్స్యశాఖ మంత్రి డా. వాకిటి శ్రీహరి మక్తల్ నియోజకవర్గంలోని ఆత్మకూర్ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. రేచింతల గ్రామంలో నూతన అంగన్వాడి భవనాన్ని ప్రారంభించి, గ్రామీణ ప్రాంతాల చిన్నారులకు మెరుగైన విద్యా, పోషకాహార సదుపాయాల కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు భూమిపూజ చేశారు. పార్టీలకు అతీతంగా బీఆర్ఎస్, బీజేపీ కార్యకర్తలు సహా అర్హులైన లబ్ధిదారులకు మంజూరు చేసిన ఇండ్లను త్వరితగతిన నిర్మించి అప్పగించాలన్నదే ప్రభుత్వం లక్ష్యమని మంత్రివర్యులు స్పష్టం చేశారు. వీర రాఘవపూర్ నుండి పాంపురం వరకు నిర్మించనున్న బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ రహదారి ద్వారా స్థానిక రవాణా సౌకర్యాలు మెరుగవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలలో టీపీసీసీ. కల్లు గీత సెల్ డిపార్ట్మెంట్ చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ స్థానిక ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హట్కర్ రజిత రాజన్న కుమార్తె అక్షిత అల్లుడు భూక్య అభిలాష్ ఎంగేజ్మెంట్ కు హాజరైన ముఖ్య నాయకులు...





హనుమకొండ జిల్లా జూలై 30 నివాస్ న్యూస్ ప్రతినిధి:- హనుమకొండ జిల్లా శ్యామల ఫంక్షన్ హాల్ లో ఈరోజు హట్కర్ రజిత రాజన్న కుమార్తె అక్షిత మరియు భూక్య శంకర్ నాయక్ కుమారుడు భూక్య అభిలాష్ ఎంగేజ్మెంట్ లో పాల్గొన్న ముఖ్య నాయకులు బంధుమిత్రులు పాల్గొని అక్షిత అభిలాష కు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించిన ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకుడు లావుడియా పల్లవి రాజు నాయక్ లావుడియా తారాబాయి జ్యోతి బాలు నాయక్ శారద రాము నాయక్ చాందీ దాసు నాయక్ సరోజన విజయ రఘురాం లావుడియా వనిత గోవర్ధన్ విజయ హేమ నాయక్ శ్రీ విద్యా శ్రీకాంత్ పల్లవి రాజు నాయక్ జీవన శ్రీ సెహ్వాగ్ సరిత గణపతి పృధ్వి సురేష్ సునీత సునీల్ కల్పన గోపాల్ నాయక్ కవిత జైపాల్ కుమారి రాజు నాయక్ సుజాత ఉదయ్ సింగ్ సంధ్య సందీప్ సరిత జల్ సింగ్ మమత సంతోష్ అజ్మీర ఆనంద రవి నాయక్ హట్కర్ రజిత రాజన్న హట్కర్ శిరీష తిరుపతి బానోతు స్వామిలాల్ రాజక్క సామెల్ సీతారాం జీవిత మాలోత్ సునీత హనుమంతు వేణు కిరణ్ కోర్ర భారతి ధరమ్ సింగ్ అఖిల రాహుల్ జవహర్ లాల్ రాజు నాయక్ రామ్ చందర్ నాయక్ రామ్ లాల్ జవహర్లాల్ భాస్కర్ వెంకట్ శ్రావణ్ కుమార్ అజ్మీర వసంత చీమన్ నాయక్ రాజేష్ వెంకటేష్ అనిల్ పృధ్వి సురేష్ అభి నాయక్ మొదలైన వారు పాల్గొని అక్షిత అభిలాష్ కు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించడం జరిగింది...

## 9లోగా ప్రత్యేక డిఎస్‌సి ప్రకటించాలి

పెదబయలు : వచ్చేనెల 9న, ప్రపంచ ఆదివాసీ దినోత్సవంలోగా రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీ ప్రత్యేక డిఎస్సిపై ప్రకటన చేసి, జారీ చేయాలని ప్రత్యేక డిఎస్సి సాధన కమిటీ డిమాండ్ చేసింది. బుధవారం మండల కేంద్రంలోని గిరిజన ఉద్యోగుల భవనంలో ఆదివాసి స్పెషల్ డిఎస్సి సాధన కమిటీ, ఆదివాసీ నిరుద్యోగులు సంఘం ఆధ్వర్యంలో, సంఘం జిల్లా కోకన్వీనర్ మాధవరావు అధ్యక్షతన డిఎస్సి నిరుద్యోగ అభ్యర్థుల సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా పూర్వ అధ్యక్షులు బొండా సన్నిబాబు మాట్లాడుతూ ఆదివాసి స్పెషల్ డిఎస్సి సాధన కమిటీ ఆధ్వర్యంలో కొన్నాళ్లుగా చేస్తున్న ఉద్యమాలకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, మే 13, ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలకు పిలిచి, ఆదివాసి ప్రాంతంలో 100శాతం ఉద్యోగాలు గిరిజనులకే కేటాయిస్తామని హామీ ఇచ్చారన్నారు. మెగా డిఎస్సిలో ఏజెన్సీలోని పోస్టులను మినహాయించి, ప్రత్యామ్నాయ జిఓ ద్వారా ఆయా ఉద్యోగాలను వందశాతం గిరిజనులతోనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గిరిజన నిరుద్యోగుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలన్న డిమాండ్‌తో వచ్చేనెల ఒకటి నుంచి చింతపల్లిలో జీపుజాతా ప్రారంభమై, 8వ తేదీకి పాడేరు చేరుకుని అక్కడ ఐటిడిఎ వద్ద మహాధర్నా నిర్వహిస్తామన్నారు. 9లోగా ఆదివాసి ప్రాంతాల్లో వంద ఉద్యోగాలు గిరిజనులకే కేటాయిస్తామని, స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ ఇస్తామని ప్రకటించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సాధన కమిటీ జిల్లా కన్వీనర్ సాగిన ధర్మన్న పడాల్ పరిశీలకులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదివాసీ నిరుద్యోగుల సంఘం మండల కమిటీ 13 మందితో ఏర్పాటు చేశారు. మండల కన్వీనర్‌గా జె చలపతి, కోకన్వీనర్లుగా బి మచ్చ, కొండపడాల్, వినరు కుమార్ దిలీప్, కృష్ణవేణి, కమిటీ సభ్యులుగా సత్యా రావు, కుమారస్వామి, బాలరాజు, కొండబాబు, కమలాకర్ రావు, శివకుమార్, కృష్ణ, రాజేశ్వరిలను ఎన్నుకున్నారు.

# సేవాలాల్ సేన మానుకోట ముఖ్య నాయకుల సమావేశం..



**మహబూబాబాద్ జిల్లా జూలై 30 నివాస్ న్యూస్ ప్రతినిధి:-**

ఈరోజు సేవాలాల్ సేన మానుకోట జిల్లా అధ్యక్షులు గుగులోత్ నందులాల్ నాయక్ అధ్యక్షతన మానుకోట జిల్లా కేంద్రంలోని కార్తిక్ హాస్పిటల్ లో సేవాలాల్ సేన ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముక్య అతిథిగా డాక్టర్ నెహ్రూ నాయక్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో 16 కోట్ల పై చిలుకు జనాభా కలిగి బంజారాలు అందరూ కూడా ఒకే భాష, సంస్కృతి, సంప్రదాయాలు పాటిస్తున్నారని, బంజారాలు సాంప్రదాయంగా జరుపుకునే పండుగలలో తీజ్ పండుగ చాలా ముఖ్యమైనదని, ప్రతీ సంవత్సరం ఆగస్టు నెల మొదటి శుక్రవారము రోజు మొదలై ఘనంగా 10 వ రోజు కథావ్ జరుపుకుంటారు అని అన్నారు అదేవిధంగా గత పది సంవత్సరాలుగా సేవాలాల్ సేన ఆధ్యర్యంలో తీజ్ పండుగ ను ప్రభుత్వం గుర్తించి క్యాలెండర్ లో తేది ప్రకటించాలని పోరాటం జరుగుతోందని, కాబట్టి ప్రభుత్వం మా బంజారాల ఐక్యత, సాంప్రదాయం మరియు పండుగను గుర్తించి ఆ రోజును క్యాలెండర్ లో తేది ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సేవాలాల్ వెంకన్న నాయక్, రాష్ట్ర అధికార ప్రతినిధి మాలోత్ సురేష్ నాయక్, డాక్టర్ వీరన్న, జిల్లా మహిళా అధ్యక్షురాలు భూక్య స్రవంతి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాంబాబు నాయక్, మానుకోట మండల అధ్యక్షులు బోడ రమేష్ నాయక్, చిన్న గుడూరు మండల అధ్యక్షుడు బాదావత్ సురేష్ నాయక్, బాబులావ్ జాదవ్, భూక్య సురేష్, రాజ్ కుమార్, స్వాతి నాయక్, విజయ్ తదితరులు పాల్గొన్నారు...

# ఆగస్టు 5వ తేదీన భద్రాద్రి జిల్లా కేంద్రంలో తలపెట్టిన ధర్నాను జయప్రదం చేయండి: ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ భద్రాద్రి జిల్లా





**నివాస్ న్యూస్ కొత్తగూడెం**

ఉపాధ్యాయ, పాఠశాల విద్యారంగ సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో (యు ఎస్ పి సి )ఆగస్టు 5వ తేదీన భద్రాద్రి జిల్లా కేంద్రంలో తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలని యు ఎస్ పి సి జిల్లా కమిటీ పిలుపు.జిల్లా కేంద్రం కొత్తగూడెంలోని టీచర్స్ భవన్ లో యుఎస్పిసి జిల్లా స్టీరింగ్ కమిటీ సమావేశం బుధవారం రోజు జరిగింది.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...ఆగస్టు 5వ తేదీన జిల్లా కేంద్రంలో జరిగే ధర్నా విజయవంతం చేయాలని సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని,పిఆర్సి రిపోర్టుని తెప్పించుకొని బహిర్గతపరిచి సంఘాలన్నిటిని పిలిపించుకొని 2023 జూలై నుండి పిఆర్సి పిట్మెంట్ 50% అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న జెడ్పి జిపిఎఫ్, టీఎస్ జిఎల్ఐ, సరెండర్ లీవ్స్ మరియు పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ బిల్లులన్నిటిని వెంటనే క్లియర్ చేయాలని, ప్రతినెల పెండింగ్ బిల్లుల కొరకు ప్రభుత్వం చెప్పిన విధంగా 700 కోట్లు విడుదల చేయాలని, పెండింగ్లో ఉన్న ఐదు డిఏలను వెంటనే ప్రకటించాలని,5571 పి ఎస్ హెచ్ఎం పోస్టులను మంజూరు చేసి బిఎడ్,డిఎడ్ అర్హతగల ప్రతి ఎస్జీటీ ఉపాధ్యాయులకు పిఎస్ హెచ్ఎంగా పదోన్నతి ఇవ్వాలని, గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న పండిట్, పిఈటి పోస్టులను అప్గ్రేడ్ చేయాలని,గిరిజన సంక్షేమ శాఖ సిఆర్టి లను రెగ్యులర్ చేసి వారికి మినిమం బేసిక్ పే ఇవ్వాలని,మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని,కేజీబీవీ, యుఆర్ఎస్ మరియు సమగ్ర శిక్ష ఉద్యోగులందరికీ ఉద్యోగ భద్రత కల్పించి, మినిమం బేసిక్ పే ఇవ్వాలని,గురుకుల పాఠశాలలన్నింటినీ ఒకే గొడుగు కిందకి తీసుకొచ్చి కామన్ డైరెక్ట్ రేట్ ఏర్పాటు చేయాలని,గురుకులాల్లో టైం టేబుల్ మార్చాలని తదితర సమస్యల పరిష్కారం కొరకు ఆగస్టు నెల ఐదో తేదీన జిల్లా కేంద్రంలో తలపెట్టిన ధర్నా కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.రాజు, టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జి. హరిలాల్, టి ఎస్ యు టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.రాజయ్య, జిల్లా కోశాధికారి ఎస్.వెంకటేశ్వర్లు,జిల్లా కార్యదర్సులు డి.దాస్,ఎస్.కె. పాషా,జి.నాగేశ్వరరావు, అన్నపరెడ్డి పల్లి మండల ప్రధాన కార్యదర్శి బి.ఈరు ,టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వి.సరియా, టిపిటిఎఫ్ టేకులపల్లి, లక్ష్మీదేవిపల్లి మండలాల ప్రధాన కార్యదర్శిలు, పి.సమ్మయ్య, కే.నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లా కేంద్రంలో లంచం తీసుకుంటూ ఏ సి బి కి చిక్కిన పంచాయతీరాజ్ ఏ ఈ ఈ అనీల్

## రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్న ఏసీబీ అధికారులు




**జగిత్యాల జిల్లా నివాస్ న్యూస్ జూలై 30**

23 లక్షల బిల్లు కోసం 18 వేల రూపాయలు లంచం డిమాండ్ చేసిన అనిల్ కుమార్ కోరుట్ల కు చెందిన కాంట్రాక్టర్ వెంకటేశంతో 10 వేల రూపాయలకు ఒప్పందం మొదటగా 3 వేల రూపాయలు తీసుకున్న ఏ ఈ ఈ మిగతా 7 వేల రూపాయలు తీసుకుంటుండగా ఏసీబీకి చిక్కిన అనిల్ కుమార్

# సుజాతనగర్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్






**నివాస్ న్యూస్ సుజాత నగర్**

రోడ్డు ప్రమాదాలు మరియు సైబర్ నేరాలపై పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు నిత్యం అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలి. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ గారు సుజాత నగర్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.రోడ్డు ప్రమాదాలు,సైబర్ నేరాలపై నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో లోని ప్రజలకు అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొబెషనరీ ఎస్ఐ ఉమ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# సబ్ కలెక్టర్ను కలిసిన వివిధ సంఘాల నాయకులు



**నారాయణఖేడ్,జూలై 30: నివాస్ న్యూస్**

నారాయణఖేడ్.. నియోజకవర్గానికి నూతన సబ్ కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన ఎన్. ఉమా హారతికి వివిధ సంఘాల నాయకులు బుధవారం ఆమెను మర్యాదపూర్వకంగా బొకేలతో శాలువాలతో కలసిశుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బాపు మలిశెట్టి తెలంగాణ గొర్రెల మేకల పెంపకం దారుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు,అంజా గౌడ్ కల్లుగీత కార్మికుల సంఘం మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు, గోవింద్ నాయక్ కల్హేర్ మండల్, నరేందర్ విప్పల్కర్ నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా కోఆర్డినేటర్, సందన్ అలీ మైనార్టీ సెల్ అధ్యక్షులు, సామెల్ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు, దూలప్ప గొర్రెల మేకల పెంపకం దారుల సంక్షేమ సంఘం మనూర్, మండల్ అధ్యక్షులు, తదితరులు, ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంల. అనంతరం సబ్ కలెక్టర్ ఉమా హారతి మాట్లాడుతూ, వివిధ సంఘాల నాయకులుకు ప్రజల కొరకుఎటువంటి సమస్యలుంటే నేరుగా నాదృష్టికితీసుకురావాలని తెలిపారు....

# కాళేశ్వరం కమిషన్ రిపోర్టుతో అసెంబ్లీలో చర్చ.. కీలక నిర్ణయాల దిశగా రేవంత్ ప్రభుత్వం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 30**

హైదరాబాద్ కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్పై ఉత్కంఠ నెలకొంది. రేపటి(గురువారం)తో జస్టిస్ ఘోష్ కమిషన్ గడువు ముగియనుంది. ఇప్పటికే కాళేశ్వరం కమిషన్ విచారణ పూర్తయింది. రేపు ఫైనల్ రిపోర్టుపై పీసీ ఘోష్ సంతకం చేయనున్నారు. ఆగస్టు 1వ తేదీ లేదా 2వ తేదీన తెలంగాణ ప్రభుత్వానికి కాళేశ్వరం రిపోర్ట్ అందజేయనుంది. జస్టిస్ ఘోష్ కమిషన్ గడువును మరో 2, 3 రోజులు రేవంత్ ప్రభుత్వం పెంచే అవకాశాలు ఉన్నాయి. కమిషన్ రిపోర్ట్పై అసెంబ్లీలో చర్చించి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్లో ఏయే అంశాలు చేర్చారనే అంశం ఉత్కంఠగా మారింది.

కాగా, గత కేసీఆర్ ప్రభుత్వం కాళేశ్వరంలో భారీగా అవినీతికి పాల్పడిందనే ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో సుప్రీమ్ కోర్టు మాజీ జడ్జి పినాకి చంద్ర ఘోష్ కమిషన్ను 2024లో రేవంత్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. జస్టిస్ ఘోష్ కమిషన్తో కాళేశ్వరం ప్రాజెక్ట్పై విచారణ జరిపించింది కాంగ్రెస్ ప్రభుత్వం. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పనిచేసిన మంత్రులను, పలువురు కీలక అధికారులను ఈ కమిషన్ విచారణ జరిపింది. ఈ కమిషన్ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు హరీష్రావు, ఈటల రాజేందర్, ఈ ప్రాజెక్ట్లో పనిచేసిన అధికారులని క్షూడా విచారించింది. కమిషన్కు వారు ఇచ్చిన సమాచారం కూడా కీలకంగా మారింది. అయితే దీనికి తోడు కాళేశ్వరం ప్రాజెక్ట్లో పనిచేసిన పలువురు అధికారుల నివాసాల్లోనూ ఏసీబీ సోదాలు జరిగిన విషయం తెలిసిందే. ఈ తనిఖీల్లో పలు కీలక డాంక్యుమెట్లని ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకుని ప్రభుత్వానికి సమర్పించారు. అయితే రేపటి(గురువారం)తో జస్టిస్ ఘోష్ కమిషన్ విచారణ పూర్తికానుంది. ఈ కమిషన్ ఇచ్చే నివేదిక ఆధారంగా రేవంత్ ప్రభుత్వం చర్యలు చేపట్టనున్నట్లు తెలుస్తోంది..

# పాల్వంచలో అక్రమ మద్యం సిండికేట్పై చర్యలు తీసుకోవాలి - సేవాలాల్ సేన డిమాండ్



పాల్వంచ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, తేదీ:31:07:2025 పాల్వంచ సేవాలాల్ సేన ఆధ్వర్యంలో ఈ రోజు స్థానిక అక్రమ మద్యం వ్యాపారం, బెల్టు షాపుల పెరుగుదల, మద్యం సిండికేట్ కార్యకలాపాలు, వైన్ షాప్లలో నిబంధనల ఉల్లంఘనలు వంటి అనేక అంశాలపై ఫిర్యాదు చేసి, అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా సేవాలాల్ సేన పాల్వంచ మండల ప్రెసిడెంట్. జరుపల. పరమేష్ నాయక్ గారు మాట్లాడుతూ "పాల్వంచ పట్టణం మరియు మండల పరిధిలో ప్రభుత్వ అనుమతితో కేవలం 13 మద్యం షాపులు మాత్రమే ఉన్నాయి. కానీ అనధికారికంగా సుమారు 1000కు పైగా బెల్టు షాపులు నడుస్తున్నాయి. వీటికి మద్యం సరఫరా చేయడానికి పాల్వంచలో అనధికారికంగా ఒక మద్యం సిండికేట్ కార్యాలయం పనిచేస్తోంది. ప్రభుత్వ షాపులకు వచ్చే మద్యంను ఈ సిండికేట్ సగ భాగంగా తమ వద్దకు తరలించి, బెల్టు షాపులకు అధిక ధరలకు సరఫరా చేస్తున్నారు." ప్రభుత్వం నుండి వచ్చే మద్యం లో కొన్ని మద్యం బ్రాండ్ లు వైన్ షాప్ లో పెట్టకుండా కేవలం బెల్టు షాప్ లకు సరఫరా చేస్తున్నారు

అంతేకాకుండా , బెల్టు షాపుల్లో ఈ మద్యం కల్తీ చేయబడుతోందని, ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారుతోందని అన్నారు. అలాగే పాల్వంచలోని కొన్ని బార్ షాపులు పగలు-రాత్రి తేడా లేకుండా మద్యం విక్రయిస్తున్నట్లు, వైన్ షాప్లలో అనధికారికంగా సిట్టింగ్ ఏర్పాటు చేసి అర్ధరాత్రి దాకా మద్యం అమ్మకాలు కొనసాగుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ షాపుల్లో ప్రభుత్వ ధరలకు మించి మద్యం విక్రయాలు జరుగుతున్నాయని స్పష్టం చేశారు.

సేవాలాల్ సేన డిమాండ్లు ఇవే:

1. పాల్వంచలోని అనధికారిక మద్యం సిండికేట్ కార్యాలయాన్ని తక్షణమే మూసివేయాలి.
2. కల్తీ మద్యం ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలి.
3. బెల్టు షాపులకు మద్యం సరఫరా చేసే అక్రమ మద్యం సరఫరాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి.
4. అన్ని బెల్టు షాపులను మూసివేసే చర్యలు చేపట్టాలి.
5. భద్రాద్రి జిల్లాలో అధిక గిరిజన జనాభా శాతం ఎక్కువ
6. వైన్ షాప్ లో గిరిజనులకు కేటాయించిన రెండు లక్షల డిపాజిట్ ను తగ్గించి లక్ష రూపాయలకే పరిమితి చేయాలి
7. ఏజెన్సీ ప్రాంతంలో మా సాంప్రదాయమైనటువంటి. సారాయిని గత ప్రభుత్వం ఈ ప్రభుత్వం బంద్ చేశాయి. ఈ కల్తి మందు తాగి అనేక మంది గిరిజనులు ప్రాణాలు కోల్పోతున్నారు
8. లేనిపక్షంలో రేపు జరిగే సిండికేట్ టెండర్లను అడ్డుకుంటాం

"అధికారులు వెంటనే స్పందించకపోతే, సేవాలాల్ సేన ప్రజలను సంఘటితం చేసి ప్రత్యక్ష ఉద్యమాన్ని చేస్తామని . సేవాలాల్ సేన పాల్వంచ మండల అధ్యక్షుడు. జార్పుల.పరమేష్.నాయక్ డిమాండ్ చేశారు

# అనుమతులకు మించి నిర్మాణాలు జరుగుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు...










మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జులై, నివాస్ న్యూస్ ప్రతినిధి:- దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలో అనుమతులకు మించి నిర్మాణాలు జరుగుతున్నా, టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దమ్మాయిగూడ మున్సిపాలిటీలోని చిర్యాల ప్రధాన రహదారి పక్కనే రెండు అక్రమ నిర్మాణం జరుగుతున్నప్పటికీ, అధికారులు చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. "మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ సిబ్బంది ఎల్లప్పుడూ వార్డులలో తిరుగుతూనే ఉంటారు. అయినా వారికి ఈ అదనపు నిర్మాణం కనిపించలేదా? లేక కావాలనే పట్టించుకోవడం లేదా?" అని స్థానికులు నిలదీస్తున్నారు. "ప్రతినిత్యం వార్డులలో తిరిగే టౌన్ ప్లానింగ్ సిబ్బందికి ఇలాంటి అదనపు కట్టడాలు కనిపించలేదా, లేకపోతే వారితో కుమ్మక్కయ్యారా?" అని పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

అనుమతులకు మించి నిర్మిస్తున్న ఈ అదనపు కట్టడాలను వెంటనే ఆపి, సంబంధిత నిర్మాణదారులపై తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు మున్సిపల్ అధికారులను డిమాండ్ చేస్తున్నారు....

# చేపల వ్యాపారులకు వివిధ పథకాలపై అవగాహన సైబర్ భద్రత మరియు ఆర్థిక అక్షరాస్యత పై కూడా అవగాహన...






మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జులై, 30 నివాస్ న్యూస్ ప్రతినిధి బుధవారం 30.07.2025 నాడు కేసీసీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ఐడిఓసి నుండి జిల్లా మత్స్యశాఖ అధికారిని సుకీర్తి లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ సి శివప్రసాద్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు మన్నె రాజు, ఉపాధ్యక్షుడు, కపర్తి మోహన్ కృష్ణ, మల్లికార్జున నగర్ అధ్యక్షురాలు, శ్రీమతి రాజమణి, మల్కాజిగిరి వెటర్నరీ డాక్టర్ స్వాతి మరియు సొసైటీకి చెందిన 100 మందికి పైగా మహిళా చేపల వ్యాపారులు పాల్గొన్నారు.చేపల వ్యాపారులకు వివిధ పథకాలపై అవగాహన సైబర్ భద్రత మరియు ఆర్థిక అక్షరాస్యత పై కూడా అవగాహన కల్పించారు....

# ఆ తేదీల్లో హైదరాబాద్-రాక్సౌల్ రైళ్లు రద్దు

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 30**




హైదరాబాద్ ఆగ్నేయ రైల్వే చక్రధర్పూర్ డివిజన్ ఝార్సుగూడ గూడ్స్ యార్డ్ పునర్నిర్మాణానికి సంబంధించి నాన్-ఇంటర్లాకింగ్ పనుల కారణంగా పలు రైళ్లను రద్దు చేసినట్టు దక్షిణమధ్యరైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 29, సెప్టెంబర్ 12న దర్భంగ-చర్లపల్లి (17008), సెప్టెంబర్ 9న చర్లపల్లి-దర్భంగ(17007) రైలు, ఆగస్టు 21, 28 తేదీల్లో హైదరాబాద్-రాక్సౌల్ (17005), ఆగస్టు 24, 31 తేదీల్లో రాక్సౌల్-హైదరాబాద్ (17006) రైళ్లను రద్దు చేసినట్లు తెలిపారు. ఆగస్టు 22న వాస్కోడ గామా-జసిధి (17321), ఆగస్టు 25న జసిధి-వాస్కోడ గామా(17322), ఆగస్టు 30న చర్లపల్లి-రాక్సౌల్(07051), సెప్టెంబర్ 2న రాక్సౌల్-చర్లపల్లి(07052), సెప్టెంబర్ 1న చర్లపల్లి-రాక్సౌల్ (07005), సెప్టెంబర్ 4న రాక్సౌల్-చర్లపల్లి(07006), సెప్టెంబర్ 8న హెచ్ఎస్. నాందేడ్-సంత్రగచి(12767), సెప్టెంబర్ 10న సంత్రగచి-హెచ్ఎస. నాందేడ్ (12768) రైళ్లను రద్దు చేసినట్టు రైల్వే అధికారులు పేర్కొన్నారు..

# చుంచు చురుకలు!

భిన్నత్వపు ముఖాల్లో – ఒకే మనిషి ముసుగు
దేశమొక వేదిక
వాదాలవి పాత్రలు
నెమ్మదిగా దేశం
నాటకమైన వాస్తవం!
కమ్యూనిజం నూరేళ్ల పండుగ చేసుకుంటే
ఆర్.ఎస్.ఎస్‌కి నూరేళ్ల జయఘోష!
భిన్నంలా కనిపించినా
సిరా వేరు, కాని కాగితం ఒక్కటే!
ఒకవైపు –
"భిన్నత్వంలో ఏకత్వం" అంటాం
మరొకవైపు–
"ఏకత్వంలో భిన్నత్వం" ముద్రించాం
ఈ దేశపు గుండెల్లో అనిర్వచనీయమైన రాజకీయం.
వివాదాల్లో నిలబడే ధర్మం లేదు
చర్చల్లో మెరిపే సత్యం లేదు
పోరాటాలపై పరాయితనం
పరాయితనంలో దేశభక్తికి మచ్చ
నిజం నిస్తేజమైంది
త్యాగం వెల లేనిదైపోయింది
దేశభక్తులు కోణాల మధ్య ముక్కలైపోయారు
దేశద్రోహులు జెండాలు ఎగురవేస్తున్నారు!
ఒక దృష్టికోణం గాడిద అయితే,
మరొక దృష్టికోణం ఒంటెలా మారింది
వాటిల్లో మనిషితనాన్ని వెతుక్కుంటే...
రంగుల మారాజ్యంలో నిరంగత సత్యం దారి తప్పింది
దేశమంటే భూమి కాదు
దేశమంటే భావం...
దేశాన్ని ప్రేమించడం అంటే
జెండాను కాదు ౹ జనాన్ని ఆదరించడం!
ఈ కవితలోని ముఖ్య సందేశం
ఈ కవిత ఒక ప్రశ్న
ఒక ప్రతిబింబం
ఒక హెచ్చరిక!
భిన్న వాదాలు అవసరం
కానీ అవి భిన్నమతాలుగా కాక, భిన్నచింతనలుగా ఉండాలి.
దేశాన్ని ప్రేమించటం అంటే
నినాదాల్లో కాదు – చర్యల్లో చూపాలి.

# "చిన్నారి హక్కులకు వాణిజ్య ముద్రలు...!

## అనుమతిలేని పాఠశాలలపై ఎవరు బాధ్యులు?"

**ప్రజా ధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చుంచు కుమార్ ప్రశ్నలు**

**నివాస్ న్యూస్ హైదరాబాద్ ప్రతినిధి జులై 30:**

ఈ దేశంలో... చదువు ఒక హక్కు. కానీ కొన్ని చోట్ల అది ఒక వాణిజ్యంగా మారిపోయింది. అనుమతులు లేని పాఠశాలలు ప్రమాణాలు లేని వసతులు మౌలిక హక్కులు లేని చిన్నారి జీవితం. ఇది కేవలం నిర్లక్ష్యం కాదు ౹ ఇది చట్టరీత్యా నేరం.

అయితే...

ఈ నేరాన్ని చూస్తూ కూర్చున్న అధికారులు ఎవరు?

ఈ చట్ట ఉల్లంఘనను పట్టించుకోని విద్యాశాఖ ఎందుకు మౌనమై ఉంది?

పిల్లల భవిష్యత్తుతో వ్యాపారం... ఎవరి చేతుల్లో బలైన చిన్నారులు?

యావత్ తెలంగాణ మొత్తంగా అనుమతులులేని, నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని పలుమార్లు సూచనలు వచ్చినా, ఫలితం శూన్యం. విద్యాశాఖ అధికారి దగ్గర నుంచి జిల్లా కలెక్టర్ వరకు వినతులు చేసినా స్పందన లేకపోవడమేమిటి?

"చిన్నారి హక్కులు కోసమే పోరాటం– ప్రశ్నించకపోతే సమాజమే శిక్షార్హం"
అంటూ ప్రజా ధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చుంచు కుమార్ చేస్తున్న
హెచ్చరికలను సమాజం గమనించాలి.

చట్టాలున్నా అమలెక్కడ?

యుకేజీ, ఎల్కేజీ వంటి చిన్న తరగతుల పిల్లలను అనుమతులులేని
పాఠశాలల్లో చేర్పించడమే నేరం.

స్కూల్ మేనేజ్మెంట్ పై చర్యలు తీసుకోవాల్సిన విద్యాశాఖ అధికారులే మౌనంగా ఉండటం ౹ ఇది బాధ్యతా వైఫల్యం కాదు, ప్రజా విశ్వాసానికి మోసం.

"ఒక ప్రశ్న... ఒక ఉద్యమం"

చుంచు కుమార్ గొంతు ప్రతి తల్లి తండ్రికి, ప్రతి సామాజిక
కార్యకర్తకు సందేశమిస్తోంది:

"పిల్లలు చదువు కోసం బతుకుతారు
కాని చదువు పేరుతో పిల్లల్ని అమ్ముకుంటున్న వ్యవస్థలను ప్రశ్నించాలి!"

ప్రజలే ప్రశ్నించాలి

ఎంఈఓలు, డీఈఓలు, ఐసిడిఎస్ అధికారులు, జిల్లా కలెక్టర్ ౹ ఎవరు
బాధ్యత తీసుకుంటారు?

ఎవరైనా చర్యలు తీసుకోకపోతే, ప్రజలే ప్రశ్నించాలి. ఎందుకంటే
నిశ్శబ్దం అనేదే పెద్ద నేరం.

చిన్నారి హక్కులకు గౌరవం ఇవ్వని సమాజం అభివృద్ధి చెందదు.

చట్టాలున్నా అమలు చేయని వ్యవస్థలు – ప్రజలే నిలదీయాలి.

ప్రతి తల్లి దండ్రి ఒక ప్రశ్నవేత్త అయితేనే – విద్యా మాఫియాకు ముగింపు.

# "కంప్యూటర్ సైన్స్ కు మార్కెట్లో కృత్రిమ భూమ్ సృష్టి !

**విద్యార్థుల భవిష్యత్తుకి భరోసా లేని సిఎస్సి..?"**
**"బీటెక్ పాసైతే ఉద్యోగమా..?**
**లేక కేవలం డిగ్రీ పత్రమా..?"**
**"ఐటీ బూమ్ అనేది వాస్తవమా..? లేక**
**కళాశాలల కల్పిత పుంతల పంటనా..?**
**"ఏఐ వచ్చాక ఉద్యోగాలు పోతుంటే ,ఐటీ అంతా**
**లక్షలు వెచ్చించి డిగ్రీలు ఎందుకు..?"**
**డిగ్రీలు లక్షలవుతుంటే ఉద్యోగాలు ఎందుకు**
**వందలో కూడా లేవు?"**
**"కంప్యూటర్ సైన్స్ డిగ్రీ..!**
**ఫీజులు వసూలు చేసే మాయాశాస్త్రమా?"**
**"ఐటీ విద్యలో వాస్తవాలు ఎక్కడ?**
**వంచన గురిజేస్తున్న ప్రైవేట్ కళాశాల**
**యాజమాన్యం వెర్రి చేష్టలా?"**



నివాస్ న్యూస్ హైదరాబాద్ ప్రతినిధి జులై 30:

"ప్రతి సంవత్సరం లక్షలాది మంది విద్యార్థులు కంప్యూటర్ సైన్స్, ఐటీ, డేటా సైన్స్, ఏఐ, ఏఐఎంఎల్ ఏ ఐ డి ఎస్ గ్రూపులలో బీటెక్ పూర్తి చేస్తూ కళాశాల నుండి పట్టభద్రులై బయటికి వస్తారు . కానీ వారిలో ఉద్యోగాలు ఎంతమంది పొందుతున్నవారు తక్కువ శాతం మాత్రమే అని మీరు ఏ కళాశాల గాని ప్రైవేట్ యూనివర్సిటీలో కాని అడిగిన అక్కడ అధ్యాపకులే చెప్తారు.

ఆన్లైన్, ఆఫ్లైన్ క్యాంపస్ రిక్రూట్‌మెంట్లు రూపంలో ఇచ్చే గందరగోళపు హామీలు నిజానికి ఆచరణలో లేవు. నాణ్యత లేని బోధన, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా లేని విద్య, మారుతున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పరిస్థితుల్లో ఉద్యోగాలు తగ్గిపోవడమే కాదు – విద్యార్థుల ఆశలు కూడా నీటిపై ఆవిరి అవుతున్నాయి. ఈ నేపథ్యంతో, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ పరిశోధక విద్యార్థి చుంచు కుమార్ చేసిన విశ్లేషణను ఆధారంగా తీసుకుని – వాస్తవాలపై ప్రజల దృష్టిని తీసుకువచ్చారు.

ఏపీ, తెలంగాణ రాష్ట్రాల నుంచి ప్రతి సంవత్సరం 5 లక్షల మంది విద్యార్థులు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఏఐడీఎస్, డాటా సైన్స్ గ్రూపుల్లో పట్టాలు పొందుతున్నారు.

కానీ ఉద్యోగ అవకాశాలు 5%–10% లోపలే మిగులుతున్న వాస్తవం.

క్యాంపస్ సెలెక్షన్లు చాలావరకు " వారి యొక్క జీతా బత్యాలు నెలకు 10,000–20,000 లోపు.

అమెరికా, యూరప్ దేశాల్లో ఐటీ ఉద్యోగాలు తగ్గిపోతున్నా ఇక్కడ మాత్రం కల్పిత ' కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ లో బూమ్' పండగ కృత్రిమ సృష్టి అని స్పష్టం చేశారు .

ప్రైవేట్ కళాశాలలు భారీ ఫీజుల వసూలుతో విద్యార్థులను తప్పుదారి పట్టిస్తున్నాయన్న ఆరోపణలు.

ఏఐ ప్రభావం వల్ల ఇప్పటికే అనేక ఉద్యోగాలు కట్, అలాంటి మార్కెట్‌లో విద్యార్థులకు భవిష్యత్ ఏమిటి?

విద్యార్థులు, తల్లిదండ్రులు ఒకసారి ఆలోచించండి !

డిగ్రీ తర్వాత ఉన్న భవిష్యత్తు స్పష్టంగా కనిపించకపోతే – లక్షల రూపాయలు ఖర్చు చేయడం అర్థవంతమా?

నాణ్యమైన బోధన ఉన్నదా? పరిశ్రమ అవసరాలనుబట్టి విద్యారూపకల్పన జరుగుతుందా?

ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానాలు లభించకపోతే – 'బూమ్' అనేది కేవలం వాణిజ్యపు వలే !"

# ఆగస్టులో సెలవులే సెలవులు నాలుగు పండుగలతో కలిసి10రోజులు హాలిడేస్.




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జులై 30**

తెలుగు ప్రజలకు గుడ్ న్యూస్. ఆగస్టు నెలలో ఆదివారాలతో కలుపుకుని ఏకంగా 10 రోజులు సెలవులు వచ్చాయి. ఇందులో ఐదు ఆదివారాలు ఉండటం విశేషం.. మిగిలిన ఐదు రోజులు పండగలు ఉన్నాయి. ఇక ఆగస్టులో మొత్తం 31 రోజులు ఉంటే.. అందులో 10 రోజులు సెలవులు..21 రోజులు మాత్రమే స్కూళ్లు, విద్యా సంస్థలు నడుస్తాయి. ఆగస్టు నెలలో ప్రభుత్వం విడుదల చేసిన సెలవుల జాబితా ఇలా ఉంది.

ఆగస్టు 3వ తేదీ ఆదివారం: దేశవ్యాప్తంగా సాధారణ సెలవు ఉంటుంది.

ఆగస్టు 8 శుక్రవారం: శ్రావణ శుక్రవారం, వరలక్ష్మీ వ్రతం

ఆగస్టు 9, శనివారం: రెండో శనివారం సాధారణ సెలవు, అలాగే రక్షా బంధన్ పండుగ

ఆగస్టు 10, ఆదివారం: దేశవ్యాప్తంగా బ్యాంకులు, స్కూళ్లకు సెలవు

ఆగస్టు 15, శుక్రవారం: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బ్యాంకులు , స్కూళ్లకు సెలవు

ఆగస్టు 16, శనివారం, కృష్ణాష్టమి బ్యాంకులు, స్కూళ్లకు సెలవు

ఆగస్టు 17, ఆదివారం: సాధారణ సెలవు

ఆగస్టు 24, ఆదివారం: దేశ వ్యాప్తంగా అన్ని బ్యాంకులు, స్కూళ్లకు సెలవు

ఆగస్టు 27, బుధవారం: వినాయక చవితి ఏపీ, తెలంగాణ, కర్ణాటక, ఒడిశా, గుజరాత్, గోవా, తమిళనాడు, మహారాష్ట్రలో బ్యాంకులు, స్కూళ్లకు సెలవు

ఆగస్టు 31, ఆదివారం: సాధారణంగా దేశ వ్యాప్తంగా బ్యాంకులకు సెలవు.

# బీజేపీ తమిళనాడు ఉపాధ్యక్షురాలిగా ఖుష్బూ



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జులై 30**

ప్రముఖ సినీ నటి ఖుష్బూ సుందర్ తమిళనాడు రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా నియమితులయ్యారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆమోదంతో కొత్త రాష్ట్ర వర్గాన్ని నియమించినట్లు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నయనార్ నాగేంద్రన్ ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా 14మంది నియమితులు కాగా ఈ జాబితాలో ఖుష్బూకు చోటు దక్కింది. ప్రస్తుతం ఆమె జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలిగా, బీజేపీ జాతీయ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యురాలిగా కొనసాగుతున్నారు.

# మంచిర్యాలలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది



**మంచిర్యాల జిల్లా నివాస్ న్యూస్ జులై 30**

మంచిర్యాల మిమ్స్ జూనియర్ కాలేజీలోని హాస్టల్ భవనంపై నుంచి కింద పడి ఇంటర్ విద్యార్థిని మృతి చెందింది. మూడవ అంతస్తులో ఉన్న హాస్టల్ లో రాత్రి భోజనానికి వెళ్తుండగా ఈ ఘటన జరిగినట్టు తోటి విద్యార్థినులు తెలిపారు. కాగా, పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతి చెందిన విద్యార్థినిని బైపీసీ రెండవ సంవత్సరం చదువుతున్న సహస్రగా పోలీసులు గుర్తించారు.

# పరువు హత్యఅక్కను చంపే ముందు రీల్స్ చేసిన తమ్ముడు






**రంగారెడ్డి జిల్లా నివాస్ న్యూస్ జులై 30**

రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం పెంజర్లలో తల్లిదండ్రులు వద్దన్న వ్యక్తితో మాట్లాడుతోందని తమ్ముడు అక్కను హతమార్చిన కేసులో కీలక విషయాలు బయటికి వస్తున్నాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రోహిత్ పథకం ప్రకారమే పరువు హత్యకు పాల్పడ్డాడు. అక్క రుచితను చంపేముందు తమ్ముడు రోహిత్ సోషల్ మీడియాలో రీల్స్ చేశాడు. 'ఫేమస్ అవ్వాలి మామా.. బాగా బతికి పేరు తెచ్చుకునే ఓపిక లేదు..బాగా చంపి ఫేమస్ అయ్యేదా' అంటూ రోహిత్ రీల్ చేశాడు.

# ట్రావెల్ బస్సు ఢీకొని యువకుడు మృతి

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

ఎస్ఆర్ పురం ట్రావెల్ బస్సు ట్రావెల్ బస్సు ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది పోలీసుల కథనం. ఎస్ఆర్ పురం పోలీస్ స్టేషన్ సమీపంలో చిత్తూరు పుత్తూరు జాతీయ రహదారి నాయుడుపల్లి సమీపంలో ఎస్ఆర్ పురం మండలానికి చెందిన కొండపల్లి ఎస్సీ కాలనీకి లోకేష్ 24 ద్విచక్ర వాహనం పై స్వగ్రామం నుండి ఎస్ఆర్ పురం వెళ్తుండగా చిత్తూరు నుండి పల్లిపట్టి వైపు రాఘవేంద్ర ట్రావెల్స్ వస్తూ ద్విచక్ర వాహనం ఢీకొనడంతో లోకేష్ అక్కడికక్కడే మృతి చెందాడు సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

# తెలంగాణలో కొత్త మద్యం పాలసీ!

**దరఖాస్తు రుసుం ప్రస్తుతం ఉన్న 2 లక్షల నుంచి 3 లక్షలకు పెంపు**
**గడువును.. రెండేళ్ల నుంచి మూడేళ్లకు పెంచే చాన్స్!**
**'స్థానిక' ఎన్నికల కంటే ముందే దుకాణాల కేటాయింపు**

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జులై 30**



హైదరాబాద్, జులై 30 రాష్ట్ర ప్రభుత్వం కొత్త మద్యం పాలసీని తీసుకరావడానికి రంగం సిద్ధం చేసింది..! స్థానిక సంస్థల ఎన్నికల కంటే ముందే మద్యం దుకాణాల కేటాయింపు ప్రక్రియను పూర్తి పూర్తిచేసే దిశలో వడివడిగా అడుగులు వేస్తోంది. ఈ సారి మద్యం వ్యాపార నిబంధనల్లో కూడా కొన్ని కీలక మార్పులు రానున్నాయి. మద్యం దుకాణాలకు దరఖాస్తు రుసుమును ప్రస్తుతం ఉన్న రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షలకు పెంచాలని నిర్ణయించినట్లు సమాచారం. ప్రస్తుతం రెండేళ్ల గడువుతో లైసెన్సులు ఇస్తుండగా.. పెంచిన రుసుంకు అనుగుణంగా మూడేళ్ల గడువు ఇవ్వాలని భావిస్తున్నట్లు తెలిసింది. సోమవారం జరిగిన మంత్రివర్గ సమావేశంతోపాటు మంగళవారం కూడా ప్రభుత్వం దీనిపై చర్చించినట్లు తెలిసింది. రాష్ట్ర వ్యాప్తంగా 2,620 వరకు వైన్ షాపు(ఏ4)లున్నాయి. ఒక్క హైదరాబాద్‌లోనే 690 మద్యం దుకాణాలున్నాయి. ప్రతి రెండేళ్లకు ఒకసారి మద్యం దుకాణాలకు దరఖాస్తులు స్వీకరించి.. పోటీ నేపథ్యంలో లాటరీ పద్ధతిన కేటాయిస్తారు. 2023–25 లైసెన్స్ కాలానికి ఆ ఏడాది డిసెంబరు ఒకటో తేదీ నుంచి అమల్లోకి వచ్చింది. కానీ.. గత ప్రభుత్వం అప్పట్లో మద్యం దుకాణాల కోసం ఆగస్టు 4వ తేదీ నుంచి 18 వరకు దరఖాస్తులను స్వీకరించి.. ఆగస్టు 21న లాటరీ డ్రా నిర్వహించింది. కొత్త పాలసీలో మొత్తం 2,620 మద్యం దుకాణాలను వ్యాపారులకు కేటాయించింది. వీటిలో గౌడ్, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు రిజర్వేషన్లు కల్పించింది. ఆ దుకాణాల గడువు ఈ ఏడాది నవంబరు 30తో ముగియనుంది. అయితే.. సెప్టెంబరులోపు స్థానిక సంస్థలకు ఎన్నికలు ఉంటాయనే ప్రచారంతో ఈ సారి ఆ ఎన్నికల కంటే ముందే.. దుకాణాల కేటాయింపు ప్రక్రియను పూర్తిచేయాలని ఎక్సైజ్‌శాఖ యోచిస్తోంది. అంటే.. ఆగస్టులోనే దరఖాస్తుల స్వీకరణను పూర్తిచేసి.. లాటరీ పద్ధతిలో దుకాణాలు కేటాయించడానికి ఎక్సైజ్‌శాఖ ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. ఒకవేళ స్థానిక సంస్థల ఎన్నికల గడువు పెరిగితే.. లిక్కర్ దుకాణాల కేటాయింపులో మార్పులు ఉండొచ్చు.

**దరఖాస్తులతోనే 3,500కోట్ల ఆదాయం?**

దరఖాస్తుల విక్రయాల ద్వారానే భారీగా ఆదాయాన్ని రాబట్టుకోవాలని ఎక్సైజ్‌శాఖ భావిస్తోంది. 2023–25 లైసెన్స్ కాలానికి కేవలం దరఖాస్తుల విక్రయం ద్వారానే రూ.2,460 కోట్ల ఆదాయం సమకూరింది. ఈసారి డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని రూ.3,500 కోట్ల మేర ఆదాయం వస్తుందని ఎక్సైజ్ అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ సారి దరఖాస్తు రుసుమును రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షలకు పెంచాలని నిర్ణయించిన నేపథ్యంలో.. ఒకేసారి అదనపు ఆదాయం వస్తుందని భావిస్తున్నారు. 2019లో చివరిసారిగా దరఖాస్తు రుసుమును పెంచారు. 2015లో రూ.50 వేలు.. 2017లో రూ.లక్షగా ఉన్న రుసుము.. 2019లో రూ.2 లక్షలకు పెరిగింది. 2023లో దీన్నే కొనసాగించగా.. ఆరేళ్ల తర్వాత ఇప్పుడు మళ్లీ దరఖాస్తు ఫీజు పెరగనుంది. ఈ పెంపు వల్ల మద్యం వ్యాపారులు నష్టపోకుండా.. లైసెన్సు గడువును పెంచాలని నిర్ణయించింది. అంటే.. గతంలో రూ.2లక్షల ఫీజుతో రెండేళ్ల గడువు ఉండగా.. ఇప్పుడు రూ.3లక్షల ఫీజుకు మూడేళ్ల గడువు ఇవ్వాలని భావిస్తున్నట్లు సమాచారం.

**దుకాణాల సంఖ్య పెరుగుతుందా?**

సాధారణంగా జనాభా ప్రాతిపదికన మద్యం దుకాణాల సంఖ్యను నిర్ణయిస్తారు. 2011 జనాభా లెక్కల ప్రకారమే రాష్ట్ర వ్యాప్తంగా 2,620 దుకాణాలను కేటాయించారు. జనాభా పెరుగుదలతో దుకాణాల సంఖ్యను పెంచుకోవచ్చు. అయితే.. నిన్నమొన్నటి వరకు ఓఆర్ఆర్ పరిధిలో ఉన్న అన్ని గ్రామపంచాయతీలు జీహెచ్ఎంసీ లేదా.. సమీప మునిసిపాలిటీలు, మునిసిపల్ కార్పొరేషన్ల పరిధిలోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో దుకాణాల సంఖ్యను పెంచవచ్చా? అనే విషయాన్ని ఎక్సైజ్ అధికారులు పరిశీలిస్తున్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఎక్కడ మద్యం దుకాణాన్ని కేటాయిస్తే.. అక్కడే నడుపుకోవాలనే నిబంధన ప్రస్తుతం ఉండగా.. తాజాగా ఆ నిబంధనను సడలించి, ఆ ప్రాంతంలో ఎక్కడికైనా మార్చుకునే వెసులుబాటు కల్పించే అంశాన్ని కూడా అధికారులు పరిశీలిస్తున్నట్లు సమాచారం.

# 11 శాతం పొగాకుకే రూ.12 వేల ధర

పెదనందిపాడు :**నివాస్‌న్యూస్‌ప్రతినిధి**పొగాకు కొనుగోలును వేగవంతం చేయాలని, స్థానికంగా కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు పాశం రామారావు డిమాండ్ చేశారు. పెదనందిపాడు, కాకుమాను మండలాల్లో రైతుల వద్ద ఉన్న పొగాకును రైతుసంఘం నాయకులు బుధవారం పరిశీలించి రైతులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. కాకుమానులో ఏర్పాటుచేసిన పొగాకు కొనుగోలు కేంద్రం గోదాము నిండిపోవడంతో రెండ్రోజుల నుండి కొనుగోళ్లు ఆపేశామని, పక్కన ఉన్న గోదాములో నిల్వ ఉన్న ధాన్యం బస్తాలు తొలగించి, 4వ తేదీన కొనుగోళ్లను పున: ప్రారంభిస్తామని అధికారులు చెప్పినట్లు నాయకులు తెలిపారు. రామారావు మాట్లాడుతూ ఇప్పటివరకు కాకుమాను కొనుగోలు కేంద్రంలో 172 మంది రైతుల వద్ద నుండి 3,582 పొగాకు బేళ్లు కొన్నట్లు తెలిపారన్నారు. అందులో 328 బేళ్లు రూ.12 వేలు చొప్పున,1,888 బేళ్లు రూ.9 వేలు చొప్పున, 1366 బేళ్లు రూ.6 వేలు చెప్పున రైతులకు ధర లభించిందన్నారు. తద్వారా 11 శాతం పొగాకుకు మాత్రమే 12 వేల ధర వచ్చినట్లు చెప్పారు. పెదనందిపాడులో పొగాకు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తామని స్థానిక ఎమ్మెల్యే బి.రామాంజనేయులు, మార్క్‌ఫెడ్ అధికారులు వివిధ సందర్భాల్లో చెప్పినా ఇంతవరకు పెట్టలేదని అన్నారు. ఎకరాకు రూ.1.20 లక్షలు పెట్టుబడి పెట్టిన రైతులు పొగాకు అమ్ముడుపోక, ఖరీఫ్ సీజన్ మొదలైన నేపథ్యంలో తిరిగి పంటలకు పెట్టుబడులు పెట్టుకోలేక సతమతమవుతున్నారని తెలిపారు. పెదనందిపాడుతోపాటు ప్రత్తిపాడులోనూ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, రైతుల వద్ద ఉన్న పొగాకు మొత్తం త్వరగా కొనాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు కె.వెంకటశివరావు, డి.రమేష్‌బాబు, ఎన్.రాజేంద్ర, జె.రామారావు, ఎం.వెంకటేశ్వర్లు, డి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## బసవతారకం ఆస్పత్రి, తన పేరిట విరాళాల సేకరణపై స్పందించిన బాలకృష్ణ




హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 30 'బంగారు బాలయ్య–బసవతారకం ఈవెంట్' పేరిట సేకరిస్తున్నట్లు ప్రచారం – నా పేరు, బసవతారకం ఆస్పత్రి పేరును అనుమతి లేకుండా వాడుతున్నారు – ఈ కార్యక్రమానికి ఆస్పత్రి బోర్డు, నా అనుమతి లేదు – అనధికార కార్యక్రమాల పట్ల అప్రమత్తంగా ఉండాలి మోసపూరిత ప్రకటనలు, కార్యక్రమాలు నమ్మి మోసపోవద్దు నందమూరి బాలకృష్ణ

## రోడ్డు ప్రమాదంలో నటుడు బోరబండ భాను మృతి



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జులై 30**

టాలీవుడ్‌లో విలన్ గ్యాంగ్‌లో కనిపించే నటుడు బోరబండ భాను బుధవారం మృతి చెందారు. గండికోటలో మిత్రుడు ఇచ్చిన పార్టీకి హాజరైన ఆయన తిరుగు ప్రయాణంలో కారు ప్రమాదంలో చనిపోయారు. ప్రమాదానికి కొన్ని గంటల ముందు వరకు ఆయన ఫ్రెండ్స్‌తో సరదాగా గడిపారు. ఆ వీడియోలను ఇన్‌స్టాగ్రామ్‌లో సైతం పోస్ట్ చేశారు.ఆయనమృతి పట్లపలువురుటాలీవుడ్ నటులు సంతాపం తెలిపారు.

## పద్మ అవార్డులకు నామినేషన్ గడువు పెంపు




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 30**

భారతదేశ అత్యున్నత పౌర పురస్కారాలలో ఒకటైన పద్మ అవార్డులకు నామినేషన్ల గడువును కేంద్ర ప్రభుత్వం పొడిగించింది. 2026 ఏడాదికి గాను పద్మ అవార్డుల కోసం నామినేషన్లు/సిఫార్సులను స్వీకరించే గడువును జూలై 31 నుంచి ఆగస్టు 15 వరకు పొడిగిస్తున్నట్లు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ తాజాగా ప్రకటించింది. నామినేషన్లు ఆన్‌లైన్ విధానంలోనే స్వీకరించబడతాయని స్పష్టంచేసింది. ఇందుకోసం రాష్ట్రీయ పురస్కార్ పోర్టల్ https://awards.gov.in ద్వారా నామినేషన్‌లు సమర్పించాలని అధికారికంగా తెలిపింది.

## జగిత్యాలలో విచిత్ర ఘటన ....

### మంచి భార్యా పిల్లలను వదిలేసి ఓ ట్రాన్స్ జెండర్‌తో సహజీవనం చేస్తున్న యువకుడు



**జగిత్యాల జిల్లా నివాస్ న్యూస్ జూలై 30**

జగిత్యాల జిల్లాలో ఒక అశ్చర్యకర ఘటన వెలుగుచూసింది. ఇద్దరు పిల్లల తండ్రి అయిన వ్యక్తి, తన భార్యను వదిలేసి ట్రాన్స్ జెండర్‌తో సహజీవనం చేసస్తున్నాడు. జగిత్యాల పట్టణానికి చెందిన బింగి రాజశేఖర్‌కు సారంగాపూర్ మం. పెంబట్ల గ్రామానికి చెందిన లాస్యతో 2014లో వివాహమైంది. ఈ దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. ఇటీవలి కాలంలో రాజశేఖర్, హైదరాబాద్‌కు చెందిన ట్రాన్స్ జెండర్ దీపు తో సన్నిహిత సంబంధం ఏర్పరచుకున్నాడు. ఈ నేపథ్యంలో భార్య లాస్యను వదిలి, దీపుతో సహజీవనం ప్రారంభించాడు. ఈ విషయం తెలిసిన భార్య లాస్య, మానసికంగా తట్టుకోలేక ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఆమెను కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించగా ప్రస్తుతం చికిత్స పొందుతోంది. లాస్య ఆసుపత్రిలో ఉన్నప్పటికీ రాజశేఖర్ హాస్పిటల్ కు రాకపోవడంతో ఆందోళన కు గురైన అత్తమామలు అతడి కోసం వెతకడం ప్రారంభించారు. ఈ క్రమంలో తన ఇంట్లోనే ట్రాన్స్ జెండర్ దీపుతో కలిసి ఉన్న రాజశేఖర్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. రూమ్ కు తాళం వేసి తదనంతరం పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు రాజశేఖర్, దీపు లను స్టేషన్‌కు తరలించి విచారణ ప్రారంభించారు. కాగా స్థానికంగా ఈ విషయం చర్చనీయంశంగా మారింది.

## పెళ్ళికి ముందు భార్య నడిపిన ప్రేమాయణం తెలిసి, ప్రియుడితో కలిసి చంపేస్తుందేమో అని భయంతో వదిలేసిన భర్త

### మరోసారి దగ్గరై వాడుకొని వదిలేసిన ప్రియుడు



**వికారాబాద్ జిల్లా నివాస్ న్యూస్ జూలై 30**

వికారాబాద్ జిల్లా తాండూరు మండలం బెల్కటూరుకి చెందిన అక్షిత అనే యువతి, అదే గ్రామానికి చెందిన సురేష్ అనే యువకుడు ఇద్దరూ ప్రేమించుకోగా.. వీరి పెళ్లికి నిరాకరించిన ఇరు కుటుంబాల పెద్దలు అక్షితకు కర్ణాటకకు చెందిన యువకుడితో వివాహం జరిపించగా.. నిత్యం ఫోన్ కాల్స్ చేస్తూ ఆమెను వేధించిన ప్రియుడు సురేష్ భార్యకు కాల్స్ రావడం చూసి ఆరా తీసి పెళ్ళికి ముందు ప్రేమాయణం గురించి తెలుసుకున్న భర్త ప్రియుడితో, భార్యలు కలిసి భర్తలను చంపుతున్నారని భయపడి, అక్షితతో పెద్దల సమక్షంలో తెగదెంపులు చేసుకున్న భర్త తిరిగి గ్రామానికి వచ్చిన అక్షితను నేనున్నానంటూ మాయమాటలు చెప్పి దగ్గరై, శారీరకంగా వాడుకొని మొహం తిప్పేసిన ప్రియుడు సురేష్ పెళ్లి గురించి మాట్లాడే వరకు సురేష్ దూరం పెట్టడంతో, మోసపోయానని గ్రహించి పోలీసులను ఆశ్రయించిన అక్షిత అక్షిత ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

## గొర్రెల స్కాం కేసులో ఈడీ దూకుడుహైదరాబాద్‌లో 10 చోట్ల సోదాలు




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 30**

హైదరాబాద్ గొర్రెల స్కాం కేసు విచారణలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) దూకుడుగా ముందుకెళ్తోంది. హైదరాబాద్‌లో 10 చోట్ల ఈడీ దాడులు కొనసాగుతుండటం హాట్ టాపిక్‌గా మారింది. సికింద్రాబాద్, బోయిన్ పల్లి, జూబ్లీహిల్స్ ప్రాంతాల్లో ఈడీ సోదాలు చేపట్టింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గొర్రెల పంపిణీలో రూ.700 కోట్ల అవినీతి జరిగిందనే ఆరోపణలతో గతంలో ఏసీబీ కేసు నమోదు చేసింది. అనంతరం ఈడీ రంగంలోకి దిగి ఏసీబీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈసీఐఆర్ నమోదు చేసింది.

గొర్రెల కుంభకోణం కేసులో ఈడీ విచారణను వేగవంతం చేసింది. ఈ స్కాం విలువ సుమారు రూ.700 కోట్ల వరకూ ఉంటుందని అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) దర్యాప్తులో వెల్లడైంది. ఈ కేసులో పెద్ద ఎత్తున డబ్బు చేతులు మారడం, ఇతర రాష్ట్రాలకూ లింకులు ఉన్నాయనే ఆరోపణలు రావడంతో ఈడీ రంగంలోకి దిగింది. అందుకే మనీ లాండరింగ్ కేసుగా ఈడీ విచారణకు స్వీకరించింది. ఇప్పటికే ఈడీ అధికారులు గొర్రెల స్కీంకు సంబంధించిన పూర్తి వివరాలను కలెక్ట్ చేశారు. గొర్రెల పంపిణీ విధివిధానాలు, ప్రభుత్వ నిధుల చెల్లింపులకు సంబంధించిన వివరాలను సేకరించే పనిలో పడ్డారు.

2015లో అప్పటి ప్రభుత్వం గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది ప్రజలకు సుమారు రూ.4,000 కోట్ల విలువైన గొర్రెలను పంపిణీ చేసినట్లు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. అయితే, ఈ పథకాన్ని అమలు చేయడంలో ప్రభుత్వం ఈ ఆర్థిక అవకతవకలు చోటుచేసుకున్నట్లు అవినీతి నిరోధక శాఖ తన దర్యాప్తులో గుర్తించింది.

గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించిన తొలినాళ్ల నుంచే కొంతమంది అధికారులు, మధ్యవర్తులు కలిసి ప్రభుత్వ నిధులను దారి మళ్లించినట్లు సమాచారం. అసలు లబ్ధిదారులకు నిధులు అందకుండా బినామీ ఖాతాల్లోకి చేరినట్టు ఆధారాలు లభించాయి. కొంతమంది విక్రేతలకు డబ్బులు చెల్లించినట్లు రికార్డుల్లో చూపించి ఆ మొత్తాన్ని అంతా కలిసి వాటాలు పంచుకున్నట్లు ఏసీబీ దర్యాప్తులో తేలింది. ఈ వ్యవహారంలో అప్పటి పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ హస్తమూ ఉందనే ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి..

## మాజీ మంత్రి హరీష్ రావు ని మర్యాదపురం కలిసిన రామ సహాయం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 30**

మాజీ ఆర్థిక శాఖ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ని ఈరోజు మర్యాదపూర్వకంగా కలిసిన తాడ్వాయి మాజీ జెడ్పిటిసి రామ సహాయం శ్రీనివాస రెడ్డి , రజిత

## బెట్టింగ్ యాప్స్ కేసులో ఈడీ నోటీసులు ఇవాళ విచారణకు హాజరైన ప్రకాష్ రాజ్

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జులై 30**



హైదరాబాద్ బెట్టింగ్ యాప్స్ కేస్‌లో ఈడీ అధికారులు దూకుడు పెంచారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ చేసిన సినీసెలబ్రిటీలకు ఈడీ అధికారులు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే నటుడు ప్రకాష్‌రాజ్‌కి ఈడీ అధికారులు నోటీసులు ఇచ్చారు. ఈడీ అధికారుల నోటీసుల మేరకు ఇవాళ(బుధవారం జులై 30) ప్రకాష్‌రాజ్ విచారణకు హాజరయ్యారు. బెట్టింగ్ యాప్స్ కేస్‌లో తెలంగాణ పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ అధికారులు కేస్ నమోదు చేశారు. జంగిల్ రమ్మీ యాడ్‌లో నటించి ప్రమోట్ చేశారు ప్రకాష్‌రాజ్. ఈ యాడ్‌ని ప్రమోట్ చేయడంతోనే ప్రకాష్‌రాజ్ పేరుని నోటీసులో చేర్చారు ఈడీ అధికారులు.

36 బెట్టింగ్ యాప్స్‌ని ప్రమోట్ చేసిన సినీసెలబ్రిటీలకు ఈడీ అధికారులు నోటీసులు ఇచ్చారు. బుధవారం విచారణకు హాజరు కావాలని ప్రకాష్‌రాజ్‌కు పది రోజుల క్రితం ఈడీ అధికారులు నోటీసులు పంపించారు. సెలబ్రిటీలు బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేయడంతోనే ఎంతోమంది వీటికి అలవాటు పడి భారీగా నష్టపోయారని పోలీసులకు ఫిర్యాదులు వచ్చాయి. అలాగే పలువురు ఆత్మహత్యలకు కూడా పాల్పడ్డారు. ఫిర్యాదులు రావడంతో బెట్టింగ్ యాప్స్‌పై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. వీటికి అడ్డుకట్ట వేయడానికి తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు పోలీసులు రంగంలోకి దిగి విచారణ చేపట్టారు. మరోవైపు ఈడీ అధికారులు కూడా బెట్టింగ్ యాప్స్‌పై ముమ్మరంగా దర్యాప్తు జరుపుతున్నారు..

## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

### మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి





**మంగపేట మండలం నివాస్ న్యూస్ జులై 30**

రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి / స్త్రీ శిశు సంక్షేమ శాఖ ధనసరి సీతక్క జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోకన్న ఆదేశాల మేరకు జులై 30 వ తారీకు నాడు అనగా బుధవారం రోజున మంగపేట మండలం లోని చింతకుంట గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు మద్దెల ప్రవీణ్ అమ్మ లక్ష్మి ఇటీవల తీవ్ర జ్వరం తో హన్మకొండ లోని ప్రవేటు ఆసుపత్రి లో చికిత్స పొందుతూ స్వర్గస్థులు అవ్వగా వారి నివాస%శీ% వద్ద కు వెల్లి రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి %ఉ% స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క కుమారుడు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ కుంజా సూర్యన్న చొరవ తో రేపు జరగనున్న దశదిన కర్మలకు గాను 30,000 వేల రూపాయలు ఆర్థిక సాయం చేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అన్ని వేళలా వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది అని భరోసా నిచ్చిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమం లో.... మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్ర బాబు, జిల్లా ప్రచార కార్యదర్శి కోడం బాలకృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొమరం బాలన్న, మాజీ ఎంపీటీసీ కొమరం సారయ్య,మండల యువజన కాంగ్రెస్ నాయకులు.. ఎడ్ల నరేష్, కబ్బాక లక్ష్మన్, మూగల చంటి. ఐ పి కిరణ్, మురళి, మనోజ్, జిల్లా, మండల, గ్రామ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పదేళ్లుగా పరిష్కారం గాని ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలను పరిష్కరించిన మంత్రి సీతక్క



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జులై 30**

ఈరోజు రాష్ట్ర సచివాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్ ల యూనియన్ నాయకులు మంత్రి సీతక్క ని మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు.తక్షణమేస్పందించిన మంత్రి సీతక్క ఫీల్డ్ అసిటెంట్ల మధ్య వ్యత్యాసం లేకుండా, అందరికి ఒకే జీతం ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఫీల్డ్ అసిటెంట్లకు గ్రూప్ ఇస్యూరెన్స్, హెల్త్ ఇన్సూరెన్స్ కల్పిస్తామని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు. సర్క్యులర్ 4779 రద్దు, గతంలో తొలగించిన ఫీల్డ్ అసిస్టెంట్లను తిరిగితీసుకునేలా సాధ్య సాధ్యాలను పరిశీలించాలని అన్నారు.జీతాలపెంపు,గా పరిగణించాల్సి నటువంటి అంశాలు, ఫీల్డ్ అసిస్టెంట్లు బదిలీలకు అనుమతి మరియు శాఖ పరిధిలోని అన్ని అంశాలను పరిష్కరిస్తామని అన్నారు. తదనంతరం ఫీల్డ్ అసిస్టెంట్లు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి సీతక్క ను ఘనంగా సన్మానించారు, అలాగే పదేళ్లుగా పరిష్కారం గాని సమస్యలు సీతక్కతోనే పరిష్కారమైందంటూ కొనియాడారు

## ఆర్టీసీ బస్సులో భారీ మొత్తంలో డబ్బు తరలింపు

**విజయవాడ నివాస్ న్యూస్**



జూలై 30 ఆంధ్రప్రదేశ్ విజయవాడ–నెల్లూరు ఆర్టీసీ బస్సులో తరలిస్తున్న భారీ మొత్తంలో డబ్బును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బుధవారం ఉదయం ప్రకాశం జిల్లా టంగుటూరు టోల్‌ప్లాజా వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఓ బ్యాగును పరిశీలించగా.. అందులో రూ.49.45 లక్షల నగదును గుర్తించారు. నగదు స్వాధీనం చేసుకున్న పోలీసులు.. తాడేపల్లిగూడెనికి చెందిన మణికంఠను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు.

## పేదరికం లేని రాష్ట్రమే పి4 లక్ష్యం

గిద్దలూరు : పి–4 (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్టనర్ షిప్) కార్యక్రమంపై అధికారులకు, గ్రామ సచివాలయ సిబ్బందికి మార్గదర్శకులకు, అవగాహన కల్పించేందుకు గిద్దలూరు పట్టణంలోని సీతారామ కల్యాణ మండలంలో ఏర్పాటు చేసిన గిద్దలూరు నియోజకవర్గ అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ, పేదరికం లేని సమాజమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పి–4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. పి–4 కార్యక్రమం లక్ష్యం సమాజంలో ఎవరైతే బాగా ఆర్థికంగా బలంగా ఎదిగారో, వారు అట్టడుగున ఉన్న బడుగు వర్గాలకు సహాయం అందిస్తే అసమానతలు తొలగుతాయని అన్నారు. సమాజంలో సమానత్వం నెలకుంటుందన్నారు. ప్రతి ఒక్కరూ వెల్తీ, హెల్దీ, హ్యాపీ పౌరులుగా జీవించగలుగు తారన్నారు. ఈ ఉద్దేశంతో ప్రభుత్వం ఒక సర్వే నిర్వహించి ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాల్సిన కుటుంబాలను బంగారు కుటుంబాలుగా, సామర్థ్యం ఉన్నవారిని మార్గదర్శకులుగా గుర్తించి నమోదు చేయడం జరుగుతోందన్నారు. ఈ పథకం కింద జిల్లాలో 74,911 బంగారు కుటుంబాలను గుర్తించగా, ఇప్పటి వరకు 34 వేల బంగారు కుటుంబాలను దత్తతు తీసుకున్నట్లు తెలిపారు. ఈ పథకం పూర్తిగా స్వచ్ఛందమే అని, ఎవరూ ఎవరినీ బలవంతంగా ఇందులో చేర్చడం లేదని తెలిపారు. అలాగే పి–4 పథకంలో పాల్గొంటున్న అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సిబ్బంది కూడా దీన్ని స్వచ్ఛంద కార్యక్రమంగానే చూడాలని ఎటువంటి బలవంతం లేకుండా పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంపై అవగాహన కార్యక్రమాలను చేపట్టి మార్గదర్శకులను గుర్తించి బంగారు కుటుంబాలతో అనుసంధానం చేపట్టాలన్నారు.

# "అక్షరాలే ఆయుధం

శబ్దమయే ఉద్యమం
డివై గిరి జర్నలిజం విప్లవపతం!"
"గళంగా మారిన కలం
ధైర్యంగా నిలిచిన వాక్యం
"వాస్తవాన్ని పలికిన వాక్యం- వ్యవస్థను నిలిపిన శబ్దం
డివై గిరి కలం!"
"కలంతో పోరాటం
జర్నలిజంలో చైతన్యం
డివై గిరి ఒక యుగాంతర నామం!"
కలంతో నిశ్శబ్ద యుద్ధం
కలమే విప్లవం!
దొంతు యాదగిరి - జర్నలిజానికి నిలువెత్తు రూపం



నివాస్ న్యూస్ మహబూబాబాద్ జిల్లా ప్రత్యేక ప్రతినిధి జూలై 30

ఈ కాలంలో మౌనంగా మిగిలిపోయిన వేలాది గొంతుల్లో ఒకటి మాత్రం అక్షరాలుగా విరుచుకుపడుతోంది. మాటలుగా కాదు వాక్యాలుగా ఆరడుగుల బుల్లెట్ గా ధైర్యంగా మారుతోంది. ఆ గొంతు పేరే – దొంతు యాదగిరి!

అవినీతి గుండెల్లో బాణంలా బలపడిన కలం

సమాజపు నొప్పికి శబ్దంగా మారిన వ్యాసాలు

ప్రశ్నించాల్సిన బాధ్యతను భుజాన వేసుకున్న అక్షర యోధుడు

ఆయన జర్నలిజం ఓ విధ్వంసక శక్తి కాదు ఓ ఉత్తేజక శక్తి.

వాస్తవాన్ని ప్రజల ముందు ఉంచే బాధ్యతను ఆయుధంగా మలచిన అక్షర యోధుడు.

వాస్తవాన్ని వణికించే అక్షర శబ్దం

దొంతు యాదగిరి రచనలు సామాన్యులను స్పృశించేలా ఉంటే, అధికారులను వణికించేలా ఉంటాయి.

వీధి మూలల్లో ఉన్న వేదనను చట్టపద్ధతిలో ప్రశ్నించే ప్రయత్నం– అతని కలం చేసింది.

అతని కథనాల్లో

బాధితుల గొంతు వినబడుతుంది,

దోపిడీ చేసిన అధికారిపై నిప్పులా విరుచుకుపడుతుంది

నిజం కోసం కదిలిన అక్షరం నిరంతరం అన్యాయం అక్రమాల వైపు పరిగెడుతుంటుంది. దాని పతనం అయ్యేవరకు అక్షర పోరాటం చేస్తూనే ఉంటుంది.

జర్నలిజానికి మానవత్వపు రూపకల్పన

దొంతు యాదగిరి జర్నలిజం అంటే కేవలం న్యూస్ రిపోర్టింగ్ కాదు

అది ఉద్యమం.

అది ప్రజా ధర్మం.

అది సామాజిక వికాసానికి మేలుకొలుపు.

ఆయన రాసిన వాక్యాలు రాజకీయ నేతల ముసుగును ప్రజల ముందు దర్శనమిచ్చేలా చూపిస్తాయి,

అవినీతి అధికారుల గుండెల్లో రైలు పరిగెడుతాయి,

తిరస్కరించబడిన సామాజిక వర్గాలకు గళమయ్యాయి.

ప్రతిఒక్క జర్నలిస్టుకి అద్దంగా నిలిచిన జీవితం

ఆయన జీవితం – ఒక పాఠశాల.

ఆయన కలం – ఒక ఆయుధం.

ఆయన వాక్యాలు – ఒక మార్గదర్శనం.

వేమన న్యాయం, శ్రీశ్రీ దూకుడు ఇవన్నీ ఒకే కలంలో కలిసి పోయిన విప్లవ కలం వీరుడు.

"కలమే ఆయుధం నిజమే నా లక్ష్యం!" – ఈ ఒక్క వాక్యం ఆయన జర్నలిజాన్ని నిర్వచిస్తుంది.

చరిత్రగా మిగిలే జర్నలిజం పాఠం

దొంతు యాదగిరి ప్రస్థానం ఓ చరిత్ర.


ఆయన రాసిన ప్రతి వాక్యం – దుర్మార్గులకు శివసత్కారం.

ఆయన లిఖించిన ప్రతి విశ్లేషణ – సమాజానికి మేలుకొలుపు.

ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభంగా పిలవబడే జర్నలిజాన్ని

నిజంగా నిలబెట్టిన వ్యక్తి ఎవరు? అంటే – "డివై గిరి!" అనే సమాధానం తలెత్తుతుంది.

# శంషాబాద్‌లో రూ.40కోట్ల విలువైన గంజాయి పట్టివేత




హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 30

తెలంగాణ : హైదరాబాద్‌లోని శంషాబాద్ ఎయిర్‌పోర్టులో రూ.40 కోట్ల విలువైన హైడ్రోఫోనిక్ గంజాయిని బుధవారం అధికారులు పట్టుకున్నారు. బ్యాంకాక్ నుంచి వచ్చిన మహిళా ప్రయాణికురాలి వద్ద 400 కిలోల గంజాయి ఉన్నట్లు నార్కొటిక్ కంట్రోల్ బ్యూరో అధికారులు గుర్తించారు. దీంతో ఆమెను అదుపులోకి తీసుకుని గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

## జిల్లా స్థాయి యోగా పోటీలలో ఆకాష్ విద్యార్థుల ప్రతిభ.

రొంపిచెర్ల జిల్లా స్థాయి యోగా పోటీలలో రొంపిచెర్ల కు చెందిన ఆకాష్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపరిచినట్లు పాఠశాల చైర్మన్ సంగీత తెలిపారు. 27వ తేదీ చిత్తూరులో జరిగిన జిల్లా స్థాయి యోగా పోటీలలో ఆకాష్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నుంచి ఐదు మంది విద్యార్థులు పాల్గొన్నారని అన్నారు. అందులో టి.గ్రీష్మితా ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచింది. ఆగస్టులో జరగబోయే రాష్ట్రస్థాయి యోగా పోటీలకు గ్రీష్మితాఎంపిక అయిందని అన్నారు. యోగా పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. జిల్లా స్థాయిలో రెండవ స్థానంలో నిలిచిన విద్యార్థిని గ్రీష్మితా ను పాఠశాల యాజమాన్యం, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.

# వాతావరణ సమాచారం అందించనున్న 'నిసార్'



నివాస్ న్యూస్ ప్రతినిధి

సూళ్లూరుపేట (తిరుపతి జిల్లా) : నిసార్ ఉపగ్రహం పూర్తిగా వాతావరణ సమాచారం కోసం చేస్తున్న ప్రయోగం. 2,392 కిలోల బరువు కలిగిన ఈ ఉపగ్రహం ప్రతి 12 రోజులకు ఒకసారి భూమిని చుడుతూ పరిశీలించిన సమాచారాన్ని ఇస్రో కేంద్రానికి స్పష్టమైన త్రీడీ చిత్రాలను అందించనుంది. ప్రకృతి విపత్తులను ముందుగానే తెలియజేస్తుంది. భూకంపాలు, వరదలు, అగ్నిపర్వతాల విస్ఫోటనాలు, సునామి వంటి విపత్కర ప్రమాదాల సమాచారాన్ని ముందుగానే అందిస్తుంది. మంచు పర్వతాల కదలికలు, కొండల చర్యలు, కదలకలను నిసార్ ఉపగ్రహం ద్వారా గుర్తించవచ్చు. ఇది నిఘా ఉపగ్రహంగా కూడా ఉపయోగపడుతుంది. ఈ ఉపగ్రహం ప్రయోగం విజయవంతమైన సందర్భంగా ఇస్రో చైర్మన్ వి.నారాయణన్ మాట్లాడుతూ ఇస్రో–నాసా బంధం బలపడి రాబోయే కాలంలో మరో మూడు ప్రయోగాలను సంయుక్తంగా నిర్వహించేందుకు ఒప్పందం చేసుకున్నామని, నిసార్ ఉపగ్రహంలోని సాంకేతిక పరికరాలను సంయుక్తంగా రూపొందించామని తెలిపారు. రాబోయే కాలంలో మరిన్ని వాణిజ్య ప్రయోగాలు జరుగుతాయని, చంద్రయాన్–4 ప్రయోగ పనులకు శ్రీకారం చుడతామని చెప్పారు. ఈ ఏడాది ఆఖరు నాటికి గగనయాన్–1 పేరుతో ప్రయోగం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. పిఎస్ఎల్వి సిరీస్‌లో కూడా మరో నాలుగు ప్రయోగాలు చేసేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

గ్యాలరీలో పదివేల మంది వీక్షకులు..

గతంలో ఎప్పుడూ లేనివిధంగా శ్రీహరికోట గ్యాలరీలో దాదాపు పది వేల మంది విద్యార్థులు ఈ ప్రయోగాన్ని వీక్షించారు. ప్రయోగం అనంతరం హర్షధ్వానాలతో శ్రీహరికోట మార్మోగింది. ప్రయోగం విజయవంతం కావడంతో నాసా శాస్త్రవేత్తలు, ఇస్రో శాస్త్రవేత్తలు ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# అడవి పనసకు భలే గిరాకీ



నివాస్ న్యూస్ ప్రతినిధి

అనంతగిరి : గమ్మత్తైన రుచి, సువాసనతో నోరూరించే అడవి పనసకు భలే గిరాకీ లభిస్తోంది. ఏటా జూన్. జూలై. నెలలోనే అందుబాటులోకి వచ్చే పనస కాయలను అనంతగిరి, అరకు పర్యాటక ప్రాంతాలను తిలకించేందుకు వచ్చే పర్యాటకులు ఎగబడి కొనుగోలు చేస్తున్నారు. అనంతగిరి ఘాట్ రోడ్డు డముకు, బొర్రా జంక్షన్, అనంతగిరి, తదితర ప్రాంతాల్లో గిరిజనులు రోడ్డుకు ఇరువైపులా విక్రయిస్తుంటారు. అయితే గత నెల తొలకరి సమయంలో ఒక పనస కాయ రూ. 50 నుంచి రూ. 150 ధర పలకగా, ఇప్పుడు రూ. 200 నుంచి రూ.250 వరకు అమ్మకాలు సాగిస్తున్నారు. ఘాట్‌రోడ్డు పొడుగునా పలుచోట్ల అడవి పనసపండ్లు, కాయలను పోగులుగా వేసి స్థానిక గిరిజనులు అమ్మకాలు సాగిస్తున్నారు. ఘాట్‌రోడ్డు రక్షణ గోడపై పొందికగా అమర్చిన అడవి పనసకు ప్రస్తుతం మంచి గిరాకీ ఉంది. అల్లూరి జిల్లాలో పర్యాటక అందాలను తిలకించేందుకు వచ్చే పర్యాటకులు ఇక్కడ లభించే అటవీ, గిరిజన ఉత్పత్తులను కొనుగోలు చేసి వెళుతుంటారు. అందులో భాగంగానే అరకు కాఫీకి విశేషమైన గిరాకీ ఉండగా, ఈ సీజన్‌లో పనస కాయలను అదే మాదిరిగా కొనుగోలు చేస్తుంటారు. అంతే కాకుండా మరి కొంతమంది రైతులు అనంతగిరి. డమ్ముకు. కాశిపట్నం.గుమ్మ కోట. వారపు సంతలకు అడవి పనస పండ్లను తీసుకెళ్లి విక్రయిస్తారు విశాఖ. విజయనగరం. మైదాన ప్రాంతాల నుంచి వ్యాపారులు తరలి వచ్చి ఏజెన్సీలో దొరికిన పనస పండ్లను పెద్దమొత్తంలో కొనుగోలు చేసి వాటిని మైదాన ప్రాంతాలకు తరలించి, మంచి లాభాలకు మారు అమ్మకాలు కూడా చేస్తున్నారుమొత్తానికి ప్రస్తుతం ఏజెన్సీలో లభించే అడవి పనస పండ్లు అటు గిరిజన రైతులకు,ఇటు వ్యాపారులకుకాసులపంట పండిస్తుందంటే అతిశయోక్తి కాదు.

# స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ఉద్యమం



నివాస్ న్యూస్ ప్రతినిధి

తాడేపల్లి రూరల్ : ప్రజలపై విద్యుత్ భారాలు, స్మార్ట్ మీటర్ల బిగింపును వ్యతిరేకిస్తూ ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరుగే ఉద్యమాల్లో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై.నేతాజీ పిలుపునిచ్చారు. స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా కుంచనపల్లిలో బుధవారం నిర్వహించిన ప్రచారంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ప్రజల నుండి ట్రూ అప్, ఇంధన ఛార్జీల పేరుతో వేలకోట్లు వసూలు చేసిందని, స్మార్ట్ మీటర్లు కూడా పెడితే ప్రజల మెడకు ఉరితాళ్ళుగా మారే ప్రమాదం ఉందని అన్నారు. భవిష్యత్‌లో విద్యుత్ రంగం మొత్తం అదానీ చేతికి వెళ్తుందన్నారు. ఇప్పటికే ప్రజలు తమ సంపాదనలో ఎక్కువ భాగం విద్యుత్ వినియోగానికి ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి వచ్చిందని, స్మార్ట్ మీటర్ల పెడితే ఎస్సీ, ఎస్టీలకు అమలు అవుతున్న ఉచిత విద్యుత్ పథకం రద్దువుతుందని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో స్మార్ట్ మీటర్ల ప్రక్రియను వ్యతిరేకించిన కూటమి, నారా లోకేష్ నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత స్మార్ట్ మీటర్ల ప్రక్రియను చేపట్టటం దుర్మార్గమన్నారు. మోడీ విధానాలను గతంలో అధికారంలో ఉన్న వైసిపి, ప్రస్తుతం కూటమి ప్రభుత్వాలు అమలు చేస్తూ, ప్రజలను కష్టాల పాల్జేస్తున్నాయని విమర్శించారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా 5వ తేదీన గ్రామగ్రామాన జరిగే నిరసనల్లో ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపుని చ్చారు.

# "సంక్షేమ హాస్టల్స్‌లో మౌలిక వసతుల కొరత

## గిరిజన విద్యార్థి సంఘం ఆందోళన ఐటిడిఏ పీవోకి వినతిపత్రం అందజేత



నివాస్ న్యూస్, వరంగల్, జూలై 30:ఉమ్మడి వరంగల్ జిల్లాలో గిరిజన విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలన్న డిమాండ్లతో డీఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు అజ్మీర వెంకట్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బానోతు భాస్కర్ నాయక్‌ల ఆధ్వర్యంలో ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్‌కు వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా వారు హాస్టల్స్ మరియు ఆశ్రమ పాఠశాలల్లో ఎదురవుతున్న అసౌకర్యాలను ప్రస్తావించారు. ముఖ్యంగా వర్షాకాలంలో దోమల బారిన పడుతున్న విద్యార్థులకు తగిన దోమతెరలు, శుభ్రత కలిగిన మరుగుదొడ్లు, స్నానాల గదులు, మినరల్ వాటర్ వంటి ప్రాథమిక వసతుల ఏర్పాటు కీలకమని తెలిపారు.

అలాగే అనేక హాస్టల్స్‌లో ఫ్యాన్లు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వ మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించకపోవడం వల్ల విద్యార్థుల ఆరోగ్యం ప్రభావితమవుతోందని వారు తెలిపారు.

వినతిపత్రాన్ని స్వీకరించిన ఐటిడిఏ పీవో సానుకూలంగా స్పందించారు. హాస్టల్స్‌లో పరిస్థితిని సమీక్షించేందుకు అధికారులను పంపిస్తామని, ప్రతి హాస్టల్‌లో అధికారులు విద్యార్థులతో కలిసి భోజనం చేసి పరిస్థితిని స్వయంగా పరిశీలించాలని, అలాగే సంబంధిత వార్డెన్లు, ప్రిన్సిపల్స్‌కి దీనిపై సర్కులర్ జారీ చేయనున్నట్లు హామీ ఇచ్చారు.

ఈ చర్యలు విద్యార్థుల జీవన ప్రమాణాలు మెరుగుపడేందుకు, హాస్టల్స్‌లోని వాస్తవ పరిస్థితులు బహిర్గతం కావడానికి దోహదపడతాయని అభిప్రాయపడుతున్నారు.

# ఈకెవైసికి గడువు నేటితో ఆఖరు



నివాస్ న్యూస్ ప్రతినిధి


దుగ్గిరాల : అన్నదాత సుఖీభవ పథకం అర్హత జాబితాలో ఈకేవైసీ పెండింగ్‌లో ఉన్న రైతులు వెంటనే సమీపంలోని రైతు సేవా కేంద్రాల్లో పూర్తి చేసుకోవాలని గుంటూరు జిల్లా కలెక్టర్ ఎన్.నాగలక్ష్మి సూచించారు. మండలంలోని చిలువూరులో రైతు సేవా కేంద్రాన్ని, కంఠంరాజు కొండూరులో పీ4 నీడ్ అసెస్మెంట్ సర్వేను కలెక్టర్ బుధవారం పరిశీలించారు. చిలువూరులో రైతుసేవా కేంద్రంలో ప్రదర్శించిన అన్నదాత సుఖీభవ పథకం అర్హుల జాబితాను పరిశీలించారు. ఈకేవైసీకి గడువు గురువారంతో ముగుస్తున్నందున త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అర్హతకు సంబంధించి అందించిన అర్జీలను మండల వ్యవసాయశాఖ అధికారి, తహశీల్దారు పూర్తి స్థాయిలో విచారించి పరిష్కరించాలన్నారు. అవసరాలకు అనుగుణంగా యూరియా సరఫరా చేయాలన్నారు. గ్రామానికి మంజూరైన వ్యవసాయ డ్రోన్ ను జిల్లా కలెక్టర్ రైతు గ్రూప్ సభ్యులకు అందించారు. కంఠంరాజు కొండూరులో ప్రభుత్వం, దాతలు, ప్రజలు భాగస్వామ్యం (పీ4) కార్యక్రమం నీడ్ అసెస్మెంట్ సర్వేను బంగారు కుటుంబాల ఇంటికి వద్దకు వెళ్ళి పరిశీలించారు. సొంత స్థలాలుండి పక్కా ఇళ్ళు లేని వారి వివరాలను పీఎంఏవై 2.0 సర్వేలో నమోదు చేసి ఇళ్ళు నిర్మించుకునేందుకు ఆర్థిక సహాయం మంజూరఅయ్యేలా ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, హౌసింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకానికి ఇప్పటి వరకు అర్హత ఉన్న దాదాపు లక్షమందికి పైగా రైతుల వివరాల జాబితాలను రైతు సేవా కేంద్రాల్లో ప్రదర్శనకు ఉంచామన్నారు. 360 మంది రైతుల ఈకేవైసీ పెండింగ్‌లో ఉందన్నారు. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకానికి పంట రుణాలు పొందిన రైతులందరినీ బ్యాంకుల ద్వారా నమోదు చేస్తామన్నారు. పంటల బీమా నమోదుకు మిర్చి పంటకు జులై 31 వ తేది, వరి పంటకు ఆగస్టు 15 తేది వరకు గడువని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి నాగేశ్వరరావు, సీపీఓ శేషశ్రీ, జిల్లా హౌసింగ్ అధికారి ప్రసాదు, దుగ్గిరాల తహశీల్దారు సునీత, ఎంపీడీవో శ్రీనివాసు, మండల వ్యవసాయ అధికారి విజయబాబు, చిలువూరు సర్పంచి మాణిక్యం, ఎంపీపీ జబీర్ పాల్గొన్నారు.

వినతిపత్రం ఇస్తున్న కౌలురైతు సంఘం నాయకులు

కౌలురైతు సంఘం వినతి

వ్యవసాయంలో కీలకపాత్ర పోషిస్తున్న కౌలురైతులందరికీ భూ యజమాని సంతకంతో సంబంధం లేకుండా గుర్తింపు కార్డులు, పంటరుణాలు ఇవ్వాలని కౌలురైతు సంఘం జిల్లా కార్యదర్శి మన్నవ నాగమల్లేశ్వరరావు కోరారు. ఈ మేరకు కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు. కౌల్దార్లకు అన్నదాత సుఖీభవ పథకాన్ని వర్తింపజేయాలన్నారు. ఈ–క్రాప్ బుకింగ్‌ను కౌలు రైతుల పేరుతోనే నమోదు చేయాలని, బీమానూ వారికే ఇప్పించాలని కోరారు. కులాలతో సంబంధం లేకుండా భూమిలేని ఓసి కౌలు రైతులకు దేవాదాయ భూమి కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ ఇవ్వాలన్నారు. ఈమేరకు వినతిపత్రాన్ని ఇచ్చారు. కార్యక్రమంలో సంఘం నాయకులు జె.పేమానందం, ఎం.స్టాలిన్, ఎం.బాబురావు, డి.బుజ్జి, కె.ప్రకాష్‌రావు పాల్గొన్నారు.

# ప్రకాశం బ్యారేజీకి పోటెత్తుతున్న వరద



నివాస్ న్యూస్ ప్రతినిధి

గుంటూరు జిల్లా : కృష్ణా తీర ప్రాంతానికి ముంపు బెడద పొంచి ఉంది. ఎగువ నుంచి భారీగా వరద ప్రవాహం వస్తోంది. ఏకకాలంలో నాగార్జున సాగర్, పులిచింతల, ప్రకాశం బ్యారేజి గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఇప్పటికే పులిచింతల నుంచి బుధవారం 3 లక్షల నీరు దిగువకు విడుదల చేశారు. దీంతో దాచేపల్లి నుంచి రేపల్లే వరకు కృష్ణా పరివాహక ప్రాంతంలో వరద నీరు చేరుతుండటంతో పొలాలు, ఇళు ముంపునకు గురయ్యే ప్రమాదం నెలకొంది. ప్రకాశం బ్యారేజికి గురువారం ఉదయం 3 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చే అవకాశం ఉండటంతో జిల్లాలోని తాడేపల్లి, కొల్లిపర, దుగ్గిరాల మండలాల్లోని నదీ పరివాహక ప్రాంతంలోని పలు గ్రామాలకు వరద నీరు రానుంది. పులిచింతల నుంచి 3 లక్షల క్యూసెక్కుల నీరు విడుదల అవుతుండటం వల్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని జలవనరుల శాఖ అధికారులు గుంటూరు, పల్నాడు, బాపట్ల, ఎన్‌టిఆర్, కృష్ణా జిల్లాల అధికారులకు సమాచారం అందించారు. సాగర్ జలాశయం నిండుకుండను తలపిస్తోంది. ప్రస్తుతం పులిచింతల నుంచి వచ్చిన నీరు వచ్చినట్టు విడుదల చేస్తుండటంతో బుధవారం ప్రకాశం బ్యారేజి గేట్లు ఎత్తి వచ్చిన నీటిని వచ్చినట్టు దిగువకు విడుదల చేస్తున్నారు. పట్టిసీమ నుంచి ప్రకాశం బ్యారేజికి వస్తున్న గోదావరి జలాల విడుదలను నిలిపివేయాలని అధికారులు నిర్ణయించారు. ఇప్పటికే డెల్టా కాల్వలకు 10,159 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. బుధవారం రాత్రి 9 గంటలకు జలవనరుల శాఖ అధికారులు అందించిన సమాచారం ప్రకారం శ్రీశైలంకు ఈ సీజన్‌లో రికార్డు స్థాయి వరద వస్తోంది. ప్రస్తుతం 3,06,855 క్యూసెక్కులు వస్తుండగా 3,17,542 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేస్తున్నారు. నాగార్జున సాగర్‌కు ప్రస్తుతం 2,82,124 క్యూసెక్కుల నీరు వస్తుండగా 3,11,424 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. పులిచింతలకు ఎగువ నుంచి 2,97,665 క్యూసెక్కుల నీరు వస్తుండగా 3,24,870 క్యూసెక్కుల నీటిని ప్రకాశం బ్యారేజికి విడుదల చేశారు. దీంతో ప్రకాశం బ్యారేజికి వరద పోటేత్తుతోంది. గురువారం ఉదయం 3.24 లక్షల క్యూసెక్కుల నీరు ఒకేసారి వస్తే వెంటనే అన్ని గేట్లు పూర్తి స్థాయిలో ఎత్తి వచ్చిన నీటిని వచ్చినట్టు సముద్రంలోకి విడుదల చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. పులిచింతల నుంచి నీటి విడుదల ప్రవాహం భారీగా పెరిగితే ప్రకాశం బ్యారేజి ఎగువ, దిగువన పలు గ్రామాలు ముంపునకు గురికానున్నాయి. పల్నాడు జిల్లాలోని దాచేపల్లి నుంచి అమరావతి వరకు, గుంటూరు జిల్లాలోని తుళ్లూరు నుంచి కొల్లిపర వరకు, బాపట్ల జిల్లాలోని కొల్లూరు నుంచి రేపల్లె వరకు మొత్తం 14 మండలాల పరిధిలో దాదాపు 50 లంక గ్రామాలకు ముంపు సమస్య ఏర్పడనుంది. ఇప్పటికే సాగర్‌కు ఉన్న 26 క్రస్టు గేట్లు ఎత్తి వచ్చిన నీటిని వచ్చినట్టు దిగువకు విడుదల చేస్తున్నారు